ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 01, నవంబర్ 2022 16 పేజీలు

2 లో..



# గోదావరికి కార్తీక శోభ

## భక్తులతో కిటకిటలాడిన పుణ్యనది

- పుణ్యగోదావరిలో మురికినీరు కలుషితం
- భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్న స్థానిక అధికారులు
- మురికి కూపంగా మారిన నదీపరివాహక ప్రాంతం
- శివనామ స్మరణతో మారు మోగిన శైవాలయాలు

భద్రాచలం వద్ద గోదావరి నదీ తీరం కార్తీక శోభను సంతరించుకుంది. సోమవారం ఉదయం సూర్యోదయంకు ముందు నుండే చిన్న, పెద్ద వ్యత్యాసం లేకుండా వేలాది మంది భక్తులు హర హర నామస్మరణతో పుణ్యస్నానాలు ఆచరించారు. ముత్తైదువులు వేకువ జామునే మేల్కొని భద్రాద్రి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు నదీహారతులు సమర్పించి రోజంతా ఉపవాసంతో శివుడిని ఆరాధిస్తూ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భద్రాచలం, ప్రభాతవార్త :






2 లో..

# ట్రాన్స్‌పోర్ట్ శాఖలో తోడేళ్లు

## రవాణాశాఖలో రాబందులు

- దగా చేస్తూ దండుకుంటున్నారు
- దొడ్డిదారిలో దోపిడి.?
- నకిలీతో భద్రతలేని బీమా
- పేరు మార్పుతో ప్రభుత్వ ఆదాయానికి గండి
- ఫైళ్ల కట్ట విప్పితే కళ్లు చెదిరే నిజాలు
- ఆర్‌టీవో కార్యాలయంలో ఏసీబీ దాడులు ఎన్నడో.?
- పాపపు సొమ్ముకు ప్రాణాల తాకట్టు

కొత్తగూడెం, ప్రభాతవార్త:
జిల్లా రవాణాశాఖలో రాబందులు తయారయ్యారు. అందిన కాడికి దోచుకుంటూ ప్రభుత్వ ఖజానాకు భారీగానే గండికొడుతున్నారు. దొడ్డిదారిలో అందిన కాడికి దోచుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద సారుకెంత... కిందిస్థాయికి ఇంకెంత... అంటూ ఒకరి కొకరు వాటాలు వేసుకొని మరీ దోచుకుంటున్నారంటే రవాణాశాఖలో అధికారులు, కిందిస్థాయి సిబ్బంది ఎంత దర్జాగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారో అర్థమవుతోంది. పాపపు సొమ్ముకు ప్రాణాలను తాకట్టు పెడుతున్నారనేది అందరికీ తెలిసిన సత్యం.



2లో...

# తలుపులు మూసి.. నిరసన తెలిపి

- -గ్రీవెన్స్‌లో ఆందోళనకు దిగిన దళితబంధు లబ్దిదారులు
- -భారీగా తరలివచ్చిన ఫిర్యాదుదారులు
- -కలెక్టర్ సముదాయించడంతో సద్దుమనిగిన నిరసన

ఖమ్మం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం కొందరు లబ్ధిదారులకు ఆశనిపాతంగా మారింది. పైలెట్ ప్రాజెక్టుగా చింతకాని మండలాన్ని ప్రభుత్వం ఎంపిక చేసింది. యూనిట్ల వారీగా లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేసి అర్హులైన వారి ఖాతాల్లో డబ్బును రూ.9లక్షల 90 వేల నగదును జమ చేసింది. తొలుత పైలెట్ ప్రాజెక్టు యూనిట్ల నిర్వహణకు తొలి దశలో

# ఐదెండ్ల చిన్నారిపై అత్యాచారయత్నం



2లో...

- -చాక్లెట్ ఎర చూపి అసభ్యకర ప్రవర్తన
- -టేకులపల్లి కేసీఆర్ టవర్‌లో ఘటన
- -ఫోక్సో చట్టం కింద కేసు నమోదు
- -సిఐ జయరామకృష్ణ వెల్లడి

రఘునాథపాలెం,అక్టోబర్ 31 ప్రభాతవార్త:
అభం శుభం తెలియని చిన్నారికి మాయమాటలు చెప్పాడు. చాక్లెట్ ఇస్తానని ఎర చూపి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ముక్కపచ్చలారని ఐదెండ్ల బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన ఇది. పట్టపగలు సదరు బాలికను ఎలాగైన లోబర్చుకొని ప్రసాద్ అనే వ్యక్తి ఆమెపై ఈ ఘాతుకానికి ఒడిగట్టిన తీరుపై బాధితురాలి



2లో...

# ఆగని పోడు రగడ

## పోడు రైతులు, అటవీ అధికారుల మధ్య ఘర్షణ

# గోదావరికి కార్తీక శోభ

హిందువులకు పరమపవిత్రమైన మాసాలలో కార్తీకమాసం అతిముఖ్యమైనది. కార్తీకమాసం మొదటి సోమవారం నాడు పవిత్రనదీలలో పుణ్యస్నానం ఆచరించి దీపారాధన నిర్వహించి అనంతరం శివాలయంలో పూజాకార్యక్రమాలు నిర్వహిస్తే సకల కోటి పాపాలు తొలగిపోతాయని, స్వర్గప్రాప్తి లభిస్తుందని, భర్తలకు ఆయుష్షు పెరుగుతుందని అనేక నమ్మకాలతో హర హర మహాదేవ అంటూ శివుడిని కొలుస్తారు. ముత్తైదువులు వేకువజామునే మేల్కొని భద్రాద్రి గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి మాతకు నదీహారతులు సమర్పించి అనంతరం రోజంతా ఉపవాసంతో శివుడిని ఆరాధిస్తూ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భద్రాచలం పుణ్యగోదావరి నదీ తీరంలో సోమవారం ఉదయం సూర్యోదయంకు ముందు నుండే చిన్న, పెద్ద, స్త్రీ, పురుష అనే వ్యత్యాసం లేకుండా వేలాదిమంది భక్తులు హర హర నామస్మరణతో పుణ్యస్నానాలు ఆచరిస్తూ నది హారతులు చెల్లిస్తూ నదీ తీరం మొత్తం కార్తీకశోభ సంతరించుకుంది.

**–పుణ్యగోదావరిలో మురికినీరు కలుషితం**

భద్రాద్రి గోదావరి పుణ్యనదిలో స్నానమాచరిస్తే స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని, సర్వపాపాలు తొలగిపోతాయని, భారత దేశ వ్యాప్తంగా భక్తులు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన పుణ్య క్షేత్రానికి వచ్చిస్తారు. హిందువులకు ఆరాధ్యదైవమైన శ్రీసీతా రామచంద్రస్వామి వారు నెలకొని భద్రగిరిలో ప్రవహించే పుణ్యనదిలో స్నానమాచరించడానికి విచ్చేయు భక్తులకు స్థానిక అధికారులు తీరు వలన స్వర్గలోక మాట అటువుంచితే .. రోగాల భారిన పడుతున్నారు. భద్రాచలం పట్టణంలో ప్రజల అవసరాల కోసం ఉపయోగించి నిరుపయోగమైన మురికినీరు బయటకు ప్రవహిస్తుంది.

అట్టి మురుగునీటిని మురికి కాలువల ద్వారా పట్టణానికి లోతట్టు భాగమైన గోదావరి కరకట్ట ప్రాంతానికి చేరుకుంటుంది. అట్టి చేరుకున్న మురికినీరును గోదావరి కలపడానికి కరకట్టపై స్లూయిస్‌లను ఏర్పాటు చేశారు. అట్టి స్లూయిస్‌లో అతి ముఖ్యమైన సుమారు పట్టణంలోని 80 శాతం మురికినీరు చేరుకునే స్లూయిస్ సరిగ్గా భక్తులు గోదావరిలో స్నానం ఆచరించే స్నానాల రేవుకు అతి సమీపంలో పైభాగంలో కలుస్తుంది. పవిత్ర పుణ్యగంగగా భావించి పుణ్యస్నానం ఆచరిస్తున్న భక్తులకు ఈ మురికి నీరు కలుషితమై నదీజలాలు మురికికూపంగా మారి భరించలేనంత దుర్వాసన వెదజల్లడంతో భక్తులు ఇట్టి కలుషిత నీరు కలవడానికి కారకులైన అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రామభక్తులు, స్థానిక ప్రజలు పలు పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. దీనికి తోడు ఇటీవల వరదల సమయంలో గోదావరి నది స్నానాల రేవు ప్రాంతంలో భారీస్థాయిలో బురదమట్టి చేరడంతో భక్తులకు నదులలోకి దిగేటప్పుడు స్నానం ఆచరించి పైకి వచ్చేటప్పుడు నరకయాతన అనుభవిస్తున్నారు. మోకాళ్ళ వరకు బురదలో కూరుకుపోవడం, అనేక మంది మహిళా భక్తులు జారిపడిపోవడం జరుగుతుంది.

ఇటువంటి సంఘటనలు నిత్యం జరుగుతున్నా స్థానిక పంచాయతీ అధికారులు కానీ, ఇరిగేషన్ అధికారులు కానీ, దేవాదాయ శాఖ అధికారులు కానీ వారికి పట్టనట్లు చోద్యం చూడడం శోచనీయం. పంచాయతీ అధికారులు నామమాత్రంగా స్నానాల రేవు శుద్ధి కార్యక్రమాలు చేపట్టి తూ .. తూ .. మంత్రంగా నిర్వహించారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న, భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్న అధికారులపై జిల్లా , రాష్ట్ర స్థాయి అధికారులు దృష్టి కేంద్రీకరించి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

**–శివనామస్మరణతో మారుమ్రోగిన శైవాలయాలు**

కార్తీకమాసం మొదటి సోమవారం భక్తిశ్రద్ధలతో ఉపవాసముండి శివుడిని పూజించి ధానధర్మాలు చేస్తే పాపాల నుండి విముక్తి లభించడమే కాక మోక్షం లభిస్తుందని ప్రగాఢంగా నమ్మే హిందువుల ఆరాధ్యదైవం శైవదేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీకమాసంలో శైవభక్తులు ఉపవాసాలతో పరమపవిత్రతతో ఈ మాసం మొత్తం శివుడిని ఆరాధిస్తారు. అంత పవిత్రమైన మాసంలో మొదటి సోమవారంనకు ఎంతో పవిత్రత కలిగి ఉండడంతో సోమవారం నాడు భద్రాచలంలోని శివాలయాలలో వేకువజాము నుండి వందలాది మంది భక్తులతో శివనామస్మరణతో మారుమ్రోగాయి. కార్తీకమాసంలో మొదటిసోమవారం పవిత్రత గురించి పురోహితులు వివరిస్తూ గోదావరి నదీ తీరం నందు భక్తులతో పుణ్యస్నానం ఆచరింపజేసి దీపారాధనలు నిర్వహించి దానధర్మ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కార్తీకమాసం విశిష్టతను తెలుపుతూ శివుడి మహిమలను, శివుడిని కొలవడం ద్వారా కలుగు ప్రయోజనాలను అర్చకులు భక్తులకు వివరించారు.

# ట్రాన్స్‌పోర్ట్‌శాఖలో తోడేళ్లు

జిల్లా ట్రాన్స్‌పోర్ట్ శాఖలో తోడేళ్లుగా మారి అధికారులు పట్టిపీడిస్తున్నారు. రవాణాశాఖలో విధులు నిర్వహిస్తున్న వారికి కాసుల వర్షం కురిపించేలా వారి కొలువులు మారాయి. ఉన్నతాధికారి పర్యవేక్షణ లోపం... అసలు ఆ అధికారి వారంలో మూడు రోజులే స్థానికంగా ఉండటంతో ఆయన ఉన్నన్ని రోజులు నమ్మకంగా ఉంటూ ఆయన లేని రోజుల్లో ఇక సిబ్బంది రెచ్చిపోతున్నారు. అసలు ఆ అధికారే సిబ్బందితో ఇలా చేయిస్తున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. రవాణాశాఖను మరింత భ్రష్టు పట్టించేలా అధికారులు, సిబ్బంది వ్యవహారం తయారైందని చెప్పక తప్పడం లేదు. నకిలీ పత్రాలకు పేర్లు మార్పు చేసి ప్రభుత్వ ఆదాయానికి రావాల్సిన ఖజానాను కొల్లగొడుతున్నారు. కార్యాలయంలో ఫైళ్ల కట్ట విప్పితే కళ్లు చెదిరే నిజాలు బయటికి రానున్నాయి. ఆన్‌లైన్ సేవలు ఉన్నా అంతర్జాల సమస్య ఉందంటూ అధికారులు చేతిరాతలకే, కాగితాలకే పరిమితం చేస్తున్నారు. దీనివల్ల అందినకాడికి దోచుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రవాణాశాఖ ద్వారానే వాహనాలకు సంబంధించిన అన్ని రకాల పత్రాలు మంజూరు కావాల్సి ఉంటుంది. కాబట్టే ఈ శాఖలో పనిచేస్తున్న జిల్లాస్థాయి అధికారితో పాటు కిందిస్థాయి సిబ్బంది భారీగానే దోచుకుంటున్నట్లు తెలుస్తోంది.

**– రవాణాశాఖలో రాబందులు...**

అన్నిశాఖల్లో అతి కీలకమైన జిల్లా రవాణాశాఖలో పనిచేస్తున్న వారందరూ రాబందులుగా మారుతున్నారంటూ బాధితులు చెప్తున్నారు. దొడ్డిదారిలో దోచుకుంటున్నారు. అసలు రవాణాశాఖ ద్వారా జరిగే వాహనాల చెకింగ్‌లు కూడా నామమాత్రంగానే జరుగుతున్నాయి. జిల్లా రవాణాధికారి దగ్గరుండి చెకింగ్ చేయించాల్సి ఉండగా సదరు అధికారి చెకింగ్‌ల ఊసే తీయడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. హెవీ లోడ్‌తో వెళ్లే వాహనాలు, ఇతర వాహనాలకు సరైన అనుమతి పత్రాలు ఉన్నాయా లేవా అంటూ పరిశీలించి అనుమతులు లేని వాహనాలకు జరిమానాలు విధించి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ మాత్రం అవేమీ లేవు. జరిమానా విధించిన డబ్బులు మొత్తం సిబ్బంది, అధికారి జేబుల్లోకి వెళ్తోంది. అందిన కాడిని నొక్కేసి అక్రమ సంపాదనకు తెరలేపారు. పాపపు సొమ్ముకు ప్రాణాలను తాకట్టు పెడుతున్నారు. స్కూల్, కాలేజ్, ప్రైవేట్ బస్సుల ఫిట్‌నెస్ విషయంలో కూడా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి వారి నుంచి కూడా లక్షల్లోనే డబ్బులు వసూలు చేసుకుంటున్నట్లు పలువురు చెప్తున్నారు.

జిల్లా కేంద్రం మీదుగా రోజుకు వందల సంఖ్యలో లారీలు తిరుగుతున్నాయి. లారీలు ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్నందున రోడ్లు దెబ్బతినడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటిని నివారించేందుకు అదికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నర్విహించి జరిమానాలు విధించాలి. కానీ లారీ యజమానుల నుంచి నెలవారి మామూళ్లు తీసుకొని నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫలితంగా ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. రవాణాశాఖలో పెద్ద మొత్తంలో అవినీతి జరుగుతున్నప్పటికీ ఏసీబీ, మీడియా పట్టించుకోకుండా ఉండేందుకు గాను ఆయా వర్గాలను మేనేజ్ చేస్తున్నారనే ప్రచారం లేకపోలేదు. అక్రమంగా సంపాదించిన సొమ్ముతో బినామీల పేరిత ఆస్తులు కూడబెట్టుకుంటూ ప్రతీ ఏడాది మార్చిలో ప్రభుత్వానికి తప్పుడు ఆదాయ లెక్కలు చూపుతున్నారనే విమర్శలు కూడా వినవస్తున్నాయి.

**– దొడ్డిదారిలో దోపిడి.?**

రవాణాశాఖ ఆధ్వర్యంలో రోజుకు ఫిట్‌నెస్ టెస్టులు 50 చేయాల్సి ఉంటుంది. కానీ అధికారులు మాత్రం 30 బయట చేస్తున్నారు. 20 మాత్రం బయట చేస్తున్నారు. రికార్డుల్లో మాత్రం 50 చేసినట్లు చూపిస్తున్నారు. తాము చేయాల్సిన పనులు కూడా సక్రమంగా చేయకుండా చూసీచూడనట్లుగా వ్యవహరించడం వల్లనే ప్రభుత్వ ఆదాయానికి భారీగానే గండిపడుతోందని పలువురు చెప్తున్నారు. ఫిట్‌నెస్‌లేని విద్యాసంస్థల బస్సులకు కూడా అనుమతులు మంజూరు చేస్తుండటంతో కొన్ని చోట్ల ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు మనం వింటూనే ఉంటాం. అసలు అధికారులు చేసే అలసత్వం వల్ల చివరికి ప్రజలు, పిల్లల ప్రాణాల మీదకు వచ్చిన సంఘటనలు కూడా లేకపోలేదు. కేవలం రవాణాశాఖ అధికారులు చేసే తప్పిదాలే ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయంటూ పలువురు చెప్తున్నారు. దొడ్డిదారిలో దోపిడికి పాల్పడిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

**– నకిలీతో భద్రతలేని భీమా...**

రవాణాశాఖ ద్వారా ప్రైవేట్ ఏజెంట్లు, కొంత మంది దొంగ ఇన్సూరెన్స్ కంపెనీల వల్ల నకిలీ పత్రాలతో బీమా పొందుతున్నారు. జీవిత భీమా కోసం రూ.7500 నుంచి రూ.9 వేల వరకు జీవిత భీమా కోసం ప్రిమియం చెల్లించాల్సి ఉంటుంది. కానీ కొన్ని దొంగ ఇన్సూరెన్స్ కంపెనీలు నకిలీ ఇన్సూరెన్స్‌లు చేయిస్తున్నారు. అసలు వాహనాల ఫిట్‌నెస్ లేకపోయినా కానీ నకిలీ పత్రాలతో వాహనాలను నకిలీ ఇన్సూరెన్స్‌లు చేయిస్తున్నారు. వాహనదారుల నుంచి రూ.3 వేల వరకు డబ్బులు తీసుకొని కొత్తరకం దందాకు తెరలేపారు. ఈ విషయాలన్నీ నిక్షిప్తమైన ఆ ఫైల్ కనపడితే మాత్రం ఈ లింకులో ఎంత మంది ఉన్నారో అన్ని విషయాలు బయటపడనుంది. నకిలీ ఇన్సూరెన్స్‌లు చేయించుకున్నప్పుడు యాక్సిడెంట్‌లు అయిన సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారు ఎవరి పేరు మీద బీమా పొందుతారు.... అసలైన వారికి బీమా వర్తిస్తుందా... నకిలీ ఇన్సూరెన్స్ చేయించుకోవడం వల్ల అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.

**– పేరు మార్పుతో ప్రభుత్వ ఆదాయానికి గండి**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాహనాలకు ఇన్సూరెన్స్ చేయాలంటే సరైన పత్రాలు ఉండక తప్పదు. కానీ ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా జరుగుతోంది. కొంతమంది చాలా తెలివిగా ఆలోచించి తమ వద్ద ఎలాంటి పత్రాలు లేకపోయినా కలర్ జిరాక్సులు తీయించి నకిలీ పత్రాలను ప్రూఫ్‌గా పెట్టినా అధికారులు మాత్రం వాటిని అసలు పరిశీలించకుండా సంతకాలు చేసేస్తున్నారు. అసలు బండి కండీషన్ ఎలా ఉందో కూడా చూడకుండానే ఇన్సూరెన్స్ చేసేస్తున్నారు. అన్ని అర్హత పత్రాలు ఉన్నా కానీ డబ్బులు ఇచ్చుకోలేనివారికి మాత్రం పనులు రోజుల తరబడి జరగడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా సంతకం చేసినందుకు భారీగానే వారి వద్ద నుంచి వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇదంతా చూసిన కొంత మంది మాత్రం... రవాణాశాఖలో ఉద్యోగం లభిస్తే చాలు... మన పంట పండినట్లే అని... రవాణాశాఖలో చిన్న ఉద్యోగి నుంచి పెద్దబాస్ వరకు అందరికీ చేతినిండా డబ్బులు వస్తున్నాయని... అందిన కాడికి అందరూ దోచుకుంటున్నారంటూ పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ ట్రాక్టర్లకు ఇన్సూరెన్స్ చేయాలంటే ఐదెకరాల స్థలం తప్పక ఉండాలి. కానీ అసలు ఎలాంటి భూములు లేకపోయినా కలర్ జిరాక్సులు తీయించి నకిలీ పత్రాలు చూపిస్తే వెంటనే ఇన్సూరెన్స్ చేసేస్తున్నారు. కొంత మంది ట్రాక్టర్ల యజమానులు పాస్‌పుస్తకాల కలర్ జిరాక్సులతో ధరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించకుండానే అధికారులు మాత్రం సంతకాలు చేసేది ఇన్సూరెన్స్‌కు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేస్తున్నారు.

**– ఫైళ్ల కట్ట విప్పితే కళ్లు చెదిరే నిజాలు...**

అసలు జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో ఎక్కడో కాని భద్రంగా దాచి ఉంచిన ఆ ఒక్క ఫైల్ కనపడితే మాత్రం అధికారుల గుట్టు రట్టు అవుతుంది. అసలు నిజాలు బయటికి వస్తున్నాయి. కళ్లుచెదిరే నిజాలు కళ్లముందుకు వస్తున్నాయి. నకిలీల వ్యవహారానికి సంబంధించిన ఫైళ్ల కట్ట విప్పితే మాత్రం ఉన్నతస్థాయి అధికారితో పాటు ఇందులో ప్రధాన సూత్రధారులెవరెవరు ఉన్నారో అందరూ బయటికి వస్తారు. ప్రభుత్వ ఖజానాకు ఇప్పటి వరకు ఎన్ని కోట్లలో గండికొట్టారో ఆ విషయాలన్నీ బయటికి రానున్నాయి. నకిలీ పత్రాలతో బీమా చేయించిన వ్యవహారం, అనుమతులు లేని వాహనాల వ్యవహారం, ఫిట్‌నెస్ లేని వాహనాలు.. ఇలా అన్ని రకాల విషయాలన్ని బయటికి వస్తాయంటూ పలువురు చెప్తున్నారు. అయితే ఆ ఫైళ్ల కట్టను మాత్రం సిబ్బంది ఎవరికి తెలియకుండా చాలా భద్రంగా నిక్షిప్తం చేసి ఉంటారని, ఉన్నతస్థాయి అధికారులు, ఏసీబీ దాడులు నిర్వహించి రవాణాశాఖ కార్యాలయాన్ని పూర్తిగా తనిఖీ చేస్తే మాత్రం మొత్తం వ్యవహారం బయటికి వస్తుందని చెప్పకనే చెప్తున్నారు. జిల్లా రవాణశాఖలో జరుగుతున్న ఈ దోపిడి వ్యవహారానికి అడ్డుకట్ట వేసేందుకు ఆ శాఖ ఉన్నతస్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# తలుపులు మూసి... నిరసన తెలిపి

కొంత డబ్బు జమ చేయగా, యూనిట్ల నిర్వహణకు మిగతా సొమ్మును ఖర్చు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా ఈ పథకాన్ని ముందుకు కొనసాగించే క్రమంలో పాడిగేదేల యూనిట్ల లబ్ధిదారులకు తీవ్ర జాప్యం వాటిల్లుతూ వస్తుంది. లక్ష యాభైవేలు షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా మిగిలిన సొమ్ముతో హర్యానా, లేదా ఇతర రాష్ట్రాల నుంచి గేదెలను కొనుగోలు చేసి డైయిరీ నిర్వహణ చేసేందుకు లబ్ధిదారులు గత కొంత కాలంగా ఎదురుచూస్తూ వస్తున్నారు. పశువులకు అనేక వ్యాధులు వ్యాపిస్తూ ఉండటంతో పశువుల రవాణాపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ పశువులను రవాణా చేయటాన్ని నిషేదించింది. దీని వల్ల గేదేలను దిగుమతి చేసుకునేందుకు తీవ్ర జాప్యం వాటిల్లడంతో ఈ పథకం అమలులో లోటుపాట్లు చూపినట్లయింది. లబ్ధిదారులు ఇదే అంశంపై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువచ్చారు. బ్యాంకు ఖాతాల్లో జమై నెలలు గడుస్తున్నా కూడా వాటిని విత్‌డ్రా చేసుకునే వెసులుబాటు లేకుండా ఫ్రీజింగ్ విధించారు. ఇటు డబ్బులు ఖాతాల్లో జమ అయినా కూడా వాడుకోవడానికి వీలులేకుండా పోవడం, నెలలు గడుస్తున్న గేదేలు దిగుమతి కాలేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశకు లోనయ్యారు.

**గ్రీవెన్స్ వద్ద ఆందోళనకు దిగిన దళితబంధు లబ్ధిదారులు :**

జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, అదనపు కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవో రవీందర్, ఇతర ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. చింతకాని మండలానికి చెందిన దళితబంధు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో సమావేశానికి తరలివచ్చారు. తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవించేందుకు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు గ్రీవెన్స్‌కు వచ్చారు. పాడి గేదేల యూనిట్ల కింద ఎంపిక చేసిన తమకు గేదెలు వచ్చే అవకాశాలు లేకుండా పోతున్నాయని, డబ్బులు డ్రా చేసుకునే వెసులుబాటు లేకుండా పోతున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోతుందని, ఈ సమస్యను పరిష్కరించాలని పలువురు లబ్ధిదారులు సమావేశ మందిరంలో ఉన్న తలుపులను మూసివేసి తీవ్ర ఆందోళనకు దిగారు. తమ సమస్య పరిష్కరించే వరకు తలుపులు తీసేది లేదని నిరసనకు దిగారు. వెంటనే తేరుకున్న జిల్లా యంత్రాంగం లబ్ధిదారులను సముదాయించే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు లబ్ధిదారులను పక్కకు పంపించివేసి గ్రీవెన్స్ నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు విషయం తెలుసుకొని సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని, పశువుల రవాణాపై ఆంక్షలు ఉన్నందున త్వరలోనే వీటికి పరిష్కారం లభిస్తుందని, ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలపడంతో ఆందోళన విరమించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సారి జరిగిన గ్రీవెన్స్ కొంత ఉద్రిక్తతకు చోటు చేసుకోవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా అనేక మంది దరఖాస్తుదారులు గ్రీవెన్స్‌కు తరలివచ్చి వారి సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆర్జీలను త్వరితగతిన పరిశీలించి పరిష్కార మార్గాన్ని చూపాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశించారు.

# ఐదేండ్ల చిన్నారిపై అత్యాచారయత్నం

తల్లి పోలీసులను ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకులపల్లి కేసీఆర్ టవర్స్‌లో అఘాయిత్యానికి పాల్పడిన సంఘటనలో కామాంధుడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. చిన్నారిపై అత్యాచారయత్నం జరిగిందని ఫిర్యాదు సేకరించిన పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ మేరకు సంఘటన జరిగిన ప్రాంతంలో పోలీసులు చుట్టు పక్కల వారిని జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. సిఐ జయరామకృష్ణ మాట్లాడుతూ.. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ప్రభాతవార్తకు వివరించారు.

# ఆగని పోడు రగడ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

మండల పరిధిలోని సోంపల్లి గ్రామంలో పోడు సాగుచేసుకునే పోడు దారులకు అటవీ శాఖ అధికారులకు మధ్య ఘర్షణ సంఘటన సోమవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. సోంపల్లి గ్రామంలో గతంలో కొందరు ఫారెస్టు భూములను ఆక్రమించుకుని సాగు చేపట్టగా అటవీ అధికారులు ఆ భూములను స్వాధీనం చేసుకుని అప్పట్లోనే మొక్కలను నాటారు. అయితే కొన్ని రోజుల క్రితం పోడు దారులు ఆ మొక్కలను పీకేశారు. మరోమారు ఫారెస్టు అధికారులు ఆ భూముల్లో మొక్కలను నాటగా పోడు దారులు అక్కడకు చేరుకుని ఆ మొక్కలను పీకేయడానికి సిద్ధమవుతుండగా ఫారెస్టు అధికారులు వచ్చి వారిని అడ్డుకోగా ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. ఈ సంఘటనకు సంబంధించి సమాచారం అందించగా పోలీసులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించి పరిస్థితిని అదుపులోకి తీసుకుచ్చారు. అనంతరం పోలీసు స్టేషన్‌లో ఈ సంఘటనకు సంబంధించి అటవీ అధికారులు పోడు సాగు రైతులపై ఫిర్యాదు చేసారు.

# కరుణించవా...! కుబేరా...!!

**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త**

'ధనం మూలం ఇదం జగత్' అన్న సామెత అందరికీ తెలిసిందే. మరి అదే ధనం ఏవిధంగానైనా రావాల్సిన సమయంలో రానప్పుడు సామాన్యుడు నుండి సర్కారు వరకు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదుమరి. వేతనాలు, బిల్లులు, పంచాయితీ చెక్కులు, కళ్యాణ లక్ష్మీ వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటుగా అధికార యంత్రాంగానికి వేతనాలు, వేతన సంబంధిత బకాయిలు, వైద్యఖర్చుల బిల్లులు ఇలా అనేకమైన ప్రభుత్వ పాలనకు సంబందించిన బిల్లులన్ని ఇప్పుడు ఈ-కుబేరుని చేతిలో నిలిచిపోయాయి. మధ్యాహ్న భోజన బిల్లులు, విద్యావాలంటీర్ల వేతనాలు, పంచాయితీల్లోని అభివృద్ధి పనుల నిధులు సంబంధిత ట్రెజరీ కార్యాలయాల ద్వారా ప్రభుత్వ అధికార యంత్రాంగం వద్దకు అనుమతుల కోసం వెళ్ళి, అనంతరం ఈ కుబేర్‌కు అనుసంధానం కాబడి ప్రభుత్వ అనుమతుల మేరకు ఇవి సంబందిత ఖాతాలో జమ చేయబడతాయి. కానీ గత కొన్నేళ్ళుగా ఈ కుబేర్ విదానం ద్వారా బకాయి ఉన్న నగదు మొత్తం కోటి రూపాయలలో ఉంటుంది. ప్రాధాన్యత, ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని సకాలంలో బిల్లులు చెల్లించాల్సిన ప్రభుత్వమే ఇలా జాప్యం జేస్తుండటంలో యంత్రాంగం అంతా ఆ కుబేరుని వేడుకుంటున్నారు కరుణించవా.! కుబేరా.! అని. పల్లెలే దేశ ప్రగతకి చెట్టుకొమ్మలు అంటూ నినాదాలు చేసే ప్రభుత్వ పాలకులే అలాంటి పల్లెల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, నిధులు, పారిశుద్య పనులు చేసే పంచాయితీ కార్మికుల వేతనాలు, విద్యావ్యవస్థలో ఉపాధ్యాయిల వేతనాలు, ఏరియర్ బిల్లులు, సంక్షేమ వసతి గృహాలలోని మెస్ బిల్లులు, ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల బకాయిలు, జిల్లా స్థాయి అధికారుల రవాణా భత్యాలు, విద్యార్ధులకు భోజనం వండిపెట్టే మధ్యాహ్న భోజన కార్మికులు, ఇలా చెప్పుకుంటూ పోతే వందలాది మంది ట్రెజరీల ద్వారా అనుసంధానమైన ఈ కుబేరుని పై వేయి ఆశలతో ఎదురు చూస్తున్నారు. కనికరించవా.....! ఓ కుబేరా...!! అని వేచి చూడాలి ఇక. ఎవరిపై ఆ కుబేరుని కనికరం ఎప్పుడు కలుగుతుందో వేచి చూడాలి మరి.

# ఆరున్నర కేజీల గంజాయి పట్టివేత



**సుజాతనగర్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:** నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. మండల కేంద్రంలోనరి స్థానిక పోలీస్ స్టేషన్‌లో సోమవారం నాడు విలేఖరుల సమావేశం నిర్వహించారు. మండలంలోని వేపలగడ్డ గ్రామం వద్ద ఎస్సై పండుగ తిరుపతిరావు తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుంచి ఖమ్మం వైపు ఫ్యాషన్ ప్రో బైక్‌పై ఒక వ్యక్తి వెళ్తుండగా అనుమానం వచ్చి లైసెన్స్, బండి కాగితాలు అడిగి అతన్ని విచారించారు. అతని పేరు బలరాం చౌదరి వయస్సు 21, ఒరిస్సా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన వ్యక్తిగా తెలిపారని, అతని బైక్‌సీట్ కవర్ కింద ఆరున్నర కేజీల గంజాయి ఉందని, హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నట్లు గుర్తించామన్నారు. వీటి విలువ రూ.1,30,000 ఉంటుందన్నారు. అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని చాకచక్యంగా పట్టుకున్న పోలీసులను ఆయన అభినందించారు. ఈసమావేశంలో సీఐ రమాకాంత్, ఎస్సై తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బొలేరో వాహనం బోల్తా :ఒకరు మృతి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త**



రహదారి ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెంది మరో నలుగురు గాయపడిన దుర్ఘటన బూర్గంపహాడ్ మండలం పోలవరం సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. భద్రాచలంలో జగదీష్ కాలనీకి చెందిన పల్లపు రాజు(21) సారపాకకు చెందిన ముగ్గురితో కలిసి సోమవారం ఉదయం బొలేరో ట్రాలీలో ఇల్లెందు కూలి పనులకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో పోలవరం సమీపంలో రహదారిపై ఉన్న గోతిలో పడి బోల్తా కొట్టింది ఈ ఘటనలో రాజు అక్కడికక్కడే మృతి చెందగా ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని బావ రఫి ఫిర్యాదు మేరకు అదనపు ఎస్సై రమణారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇద్దరిపై పీడియాక్టు కేసు నమోదు

**భద్రాచలం ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఎస్పీ డాక్టర్ జి.వినీత్ ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ సూచనలతో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పలుమార్లు గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన మిర్యాలగూడకు చెందిన దారావత్ రమణపై, మావోయిస్ట్ పార్టీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న పినపాక మండలానికి చెందిన భగతు వెంకన్నలపై పీడీయాక్ట్ నమోదు చేసినట్లు భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి తెలియజేసారు. వారిని అరెస్టు చేసిన అనంతరం చర్లపల్లి సెంట్రల్ జైలు, హైదరాబాద్‌కు తరలించామని సీ.ఐనాగరాజు రెడ్డి వెల్లడించారు.

## ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ ం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్బావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాధపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రూ, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్, జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.

## అనారోగ్యంతో అంగన్‌వాడీ ఆయా మృతి

**పెనుబల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త**



కల్లూరు ప్రాజెక్టు పరిధిలోని, పెనుబల్లి మండలం, పెనుబల్లి సర్కిల్, పెనుబల్లి-2 అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పనిచేస్తున్న నారుమళ్ళ చిట్టెమ్మ సోమవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మృతిచెందారు. ఈమెకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. చిట్టెమ్మ పార్థీవదేహాన్ని సర్కిల్ సూపర్‌వైజర్ యం. మహాలక్ష్మి, టీఆర్‌ఎస్ కెవి. అనుబంధ యూనియన్ నాయకురాళ్ళు యం. కృష్ణకుమారి, ఐ. పద్మ రాజకుమారి, యం. స్వరూపరాణి, వి. రాజేశ్వరి, సుజాత, రాణి, ఆయాలు ఉర్మిళ, లక్ష్మి, లత తదితరులు సందర్శించి, నివాళులర్పించి, కుటుంబానికి సంతాపం, సానుభూతి ప్రకటించారు.

## ఇందిరాగాంధీ 38 వ వర్ధంతి



**అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 31, ప్రభాతవార్త**

మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 38 వ వర్ధంతిని సోమవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు బాణావతు భీముడు ఆద్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలోబ్యాంకుల జాతీయకరణ, భూ సంస్కరణ చట్టాలు, పక్కా ఇళ్ళు, గ్రామాలకు విద్యుత్ సరఫరా, హరిజన, గిరిజనులకు రిజర్వేషన్‌లు, రైతులకు ఉపయోగంగా సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్య, వైద్యం, దేశ యువతకు రాజకీయాల్లోప్రాధాన్యత వంటి సంక్షేమ కార్యక్రమాలతో దేశంలో ఎన్నో సంస్కరణలను తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు ముద్రగడ వెంకటేశ్వరరావు, చెరుకూరు రవి, రమేష్, రాంబాబు, పాషా, నాగుల్‌మీరా, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## డైలీవేజ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండలం కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల వద్ద సమ్మె చేస్తున్న డైలీవేజ్ వర్కర్లకు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో టీఎస్‌ఏటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్, టీఎస్ఎం ఆర్‌టీయూల నాయకులు వేరువేరుగా సంఘీభావం పలికారు. న్యాయమైన సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల శ్రీనివాసరావు, ఈసం రాజు, కె.లాలయ్య, పాపారావు, బాలరాజు, శారద, శ్రీనివాస్, నాగేశ్వరరావు, జానకీ, బాలాజి, బిచ్చ, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు భూక్యా కిశోర్‌సింగ్, పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు టి.రవీందర్. మండల అధ్యక్షుడు జి.మోతీలాల్ తదితరులు పాల్గొని సమ్మెలో పాల్గొన్న డైలీవేజ్ వర్కర్లు దరావత్ శ్రీను, దరావత్ వెంకట్రాం, దనసరి ఎర్రమ్మ, చీమల ధనలక్ష్మి, పూనెం బాలమ్మ, గరిక నాగులు, చింత సంపత్‌లకు సంఘీభావం తెలిపారు.

## అభివృద్ధి పనుల్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు పురపాలక సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న అభివృద్ధి పనులను ఇల్లెందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. షాపింగ్ కాంప్లెక్స్, మల్టీ యుటిలిటీ సెంటర్, హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులను పర్యవేక్షించారు. పనుల పురోగతిపై డీఈ రచ్చ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. నాణ్యతతో చేపడుతూ త్వరగా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాస్, కౌన్సిలర్లు సయ్యద్ ఆజాం, అంకెపాక నవీన్‌కుమార్, వర్క్‌ఇన్స్‌స్పెక్టర్ నరసింహారావులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేయండి



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

అనగారిన వర్గాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇల్లెందు తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలపై ఏప్రిల్ నెలలో కలెక్టర్‌కు విన్నవించడంతో తమ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించినా పట్టించుకోవడం లేదని మళ్లీ వినతి పత్రం అందజేశామన్నారు. తమ సమస్యను పరిష్కరించకుంటే తహసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వర్స వెంకన్న, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు యదలపల్లి మౌనిక, మండల అధ్యక్షులు ఈసం రవి, జిల్లా కార్యదర్శి ఎట్టి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పామాయిల్ రైతులతో సమావేశం

**అశ్వారావుపేట అర్బన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సమక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పామాయిల్ రైతుల సమావేశం నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆయిల్‌పామ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఓ ప్రకటనలో పేర్కొంది. మగళవారం మద్యాహ్నం 3గంటలకు జరిగే ఈ సమావేశానికి రెండు పామాయిల్ ఫ్యాక్టరీల స్టేట్ డైరెక్టర్‌లు, జోన్ కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర పామాయిల్ రైతు సంఘ నాయకులు హాజరౌతారని కావున అందరూ పాల్గొనాలని కోరారు.




# వలస గోండు ఆదివాసీలకు ఎస్టీ గోండు సర్టిఫికేట్లు ఇవ్వాలి

**-ఐటిడిఏ పీవోకు వినతిపత్రం సమర్పించిన వలస ఆదివాసీలు**

*చర్ల, ప్రభాతవార్త :*

52 సంవత్సరాల క్రితం మధ్యప్రదేశ్ ఏజెన్సీ ప్రాంతం నుండి చర్ల మండలానికి వచ్చి 19 గ్రామాలుగా స్థిర నివాసముంటున్న 4వేల మంది ఆదివాసీలు గత 52 సంవత్సరాలుగా ఎస్టీ కోయ సర్టిఫికేట్లు తీసుకుని లబ్దిపొందుతున్నారని, నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 52 సంవత్సరాల అనంతరం తెలంగాణ రాష్ట్రంలో గొత్తికోయలు లేరు .. మీ గొత్తి కోయలు కావున ఎస్టీ సర్టిఫికేట్లు ఇవ్వబడవు అని చెప్పి ఎస్టీ క్యాస్ట్ సర్టిఫికేట్లు రద్దు చేయడం జరిగిందని ఇది ముమ్మాటికి తప్పిదమని వలస ఆదివాసీలు ఆవేదన వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం



మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ఏరియా నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 5వ షెడ్యూల్ ప్రాంతానికి గల 52 సంవత్సరాల క్రితం వచ్చి జీవనం సాగిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్యాస్ట్ సర్టిఫికేట్ రద్దు చేయడంతో వేలమంది విద్యార్థులు స్కాలర్ షిప్ రాక, ఫీజులు కట్టుకునే స్తోమత లేక చదువు మధ్యలో ఆపివేసి కూలీ పనులకు వెళ్తున్నారని, నిరుద్యోగులు ఉద్యోగాలు రాక ఇంటికే పరిమితం అవుతున్నారని అన్నారు. పొట్టకూటి కోసం వచ్చిన ఆదివాసీలపై రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం సరికాదని, వలస ఆదివాసీలకు ఎస్టీ గోండు సర్టిఫికేట్లు ఇవ్వాలని సోమవారం ఐటిడిఏ దర్బార్‌లో ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రుకు కలిసి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో వెంకటాపురం ఎంపీపీ, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్‌కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రంరాజుబెహరా, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, చందు, చర్ల మండల ఆదివాసీలు ఉన్నారు.

## సీఆర్‌పీఎఫ్ జవాన్ల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో సిఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్‌కు చెందిన జవాన్లు సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్‌ను పురస్కరించుకుని ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ జెండాను పట్టుకుని పట్టణ ప్రధాన కూడల్లో ప్రదర్శన నిర్వహించారు. వీరి కార్యక్రమంలో పట్టణంలోని యువకులు పాలుపంచుకుని ర్యాలీ జాతీయ జెండాతో తిరిగారు.

## ఐటిడిఏ ఆవరణలో కొమరంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి -ఏఎస్‌పీ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఐటిడిఏ ఆవరణలో ప్రభుత్వ నిధులతో కొమరంభీం భారీ విగ్రహాన్ని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్‌పీ) రాష్ట్ర కార్యదర్శి పాండ్రు హేమసుందర్ సోమవారం ఐటిడిఏ దర్బార్‌లో ప్రాజెక్ట అధికారి గౌతమ్‌పోట్రుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాండ్రు హేమసుందర్ మాట్లాడుతూ .. ఏజెన్సీలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, భద్రాచలంలో పెండింగ్‌లో ఎల్‌టిఆర్ కేసులు పూర్తిగ ఏసి ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఆ బహుళ అంతస్థులన్నింటిని కూల్చివేయాలని ఆ వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షులు సోందె మల్లుదొర, వర్సా వినయ్‌చేల్, అనూష, సోయం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ వై.వీ.రామారావు మాట్లాడుతూ .. మంగళవారం సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ అన్నపూర్ణ ఫంక్షన్‌హాల్ నందు ప్రభుత్వ విధానాలు, కార్మికుల ఉద్యోగులపై ప్రభావం అనే అంశంపై చర్చించనున్నట్లు తెలియజేశారు. అదేవిధంగా సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ కార్యదర్శి సీనియర్ నాయకులు ఎస్.వీరయ్య పాల్గొంటారని అన్నారు. శ్రామిక మహిళా పట్టణ కన్వీనర్ మర్లపాటి రేణుక, ఎస్. నాగరాజు, లక్ష్మణ్, రామకృష్ణ, సీ.హెచ్.రమేష్, అప్పారి రాము, ఎస్కే జాకీర్, అమలాపురం శ్రీనివాస్, యర్రం వెంకటేశ్వర్లు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీతకంఠస్థపద్యాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల రైతు వేదికలో వాసవి ప్రజ్ఞవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 21,22 తేదీలలో జరిగిన భగవద్గీత కంఠస్థ పోటీలు, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వాసవి ప్రజ్ఞావేదిక ప్రోగ్రాం చైర్మన్ కేతేపల్లి ప్రవీన్ మాట్లాడుతూ .. వివిధ పాఠశాలలో నుండి ఈ పోటీలలో 210 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారని, వివిధ రకాల కేటగిరిల ద్వారా విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్‌తో పాటు కన్సలేషన్ బహుమతులను అందజేశారు. దాతలుగా సత్యనారాయణమూర్తి, అరుణ్‌ప్రశాంత్‌పాండ్యన్, శేఖర్, రాజశేఖర్, హరిప్రసాద్ వ్యహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కో.చైర్మన్ ఉడత నగేష్‌కుమార్, ఆర్యవైశ్యమహాసభ జిల్లా అధ్యక్షులు చారుగుళ్ళ శ్రీనివాస్, కేతేపల్లి భవాని, ,వాసవి క్లబ్ సారపాక గ్రేటర్ అధ్యక్షులు గుంటుపల్ల జగదీష్, వనిత క్లబ్ అధ్యక్షురాలు సునంద, వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ పిచ్చిపులును సుబ్బారావు, భూమా చంద్రశేఖర్, దోసపాటి సురేష్, చవ్వా జైశంకర్ పాల్గొనగా న్యాయనిర్ణేతగా ముత్యాలరావులు వ్యవహరించారు.



## మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోసం విస్తృత ప్రచారం

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



మునుగోడులో జరిగే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిలకా వెంకటరమణారెడ్డి, మునుగోడు నియోజకవర్గంలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించాడు. గత కొన్ని రోజులుగా మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని అయిన రమణారెడ్డి మునుగోడులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. వ్యవసాయ కూలీలను, దళితులను కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను ఓటర్లకు వివరిస్తున్నాడు. అలాగే మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిని పాల్వాయి స్రవంతిని సోమవారం కలిసి తాను చేస్తున్న ప్రచారం తీరును ఆమెకు వివరించాడు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నుండి మునుగోడు నియోజకవర్గానికి వచ్చి ప్రచారం చేయడం పట్ల రమణారెడ్డిని ఆమె అభినందించారు.

## నాటి బ్రిటీష్ సమాధుల వద్ద నేడు ప్రార్ధనలు

**-సమాధుల పండుగ నిర్వహించనున్న క్రిష్టియన్‌లు**

**-సంయుక్త ప్రార్ధనలు నిర్వహించనున్న సీఎస్ఐ చర్చి ప్రతినిధులు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బ్రిటీష్ వారు భారతదేశాన్ని పాలించే సమయంలో దుమ్ముగూడెం వద్ద తమ హెడ్‌క్వార్టర్‌ను ఏర్పాటు చేసుకుని ఈ ప్రాంతంలో పరిపాలించే ఆనవాళ్ళు నేటికి దర్శనమిస్తుంటాయి. 1863వ సంవత్సరంలో అప్పటి బ్రిటీష్ పాలకులు దుమ్ముగూడెం గోదావరి వద్ద ఆనకట్టను ఇంజనీర్ అయిన సర్‌ఆర్థర్‌కాటన్ ఆధ్వర్యంలో నిర్మించారు. నాటి నుండి భారతదేశం స్వాతంత్ర్యం వచ్చే వరకు ఈ ప్రాంతమైన దుమ్ముగూడెంలో హెడ్‌క్వార్టర్‌గా నిర్మించుకుని పరిపాలించారు. ఆ నాటి బ్రిటీష్ ప్రభుత్వం తరుపున కొంతమంది పరిపాలిస్తూ ఈ ప్రాంతంలోనే చనిపోయారు. వారి జ్ఞాపకాల గుర్తుగా వారి సమాధులను ములకపాడు వద్ద నిర్మించుకున్నారు. ఆనాటి నుండి బ్రిటీష్ అధికారులు ఎవరూ మృతిచెందిన ఆ ప్రాంతంలోనే వారిని సమాధి చేసి ప్రార్ధనలు నిర్వహిస్తుంటారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా కేయిన్‌పేట గ్రామంలో సిఆర్ఎస్ చర్చిలో పనిచేసే పాస్టర్‌లు కానీ, సభ్యులు కానీ మృతిచెందితే వారిని కూడా బ్రిటీష్‌వారు ఏర్పాటు చేసుకున్న సమాధుల ప్రాంతంలోనే వీరి యొక్క సమాధులను కూడా నిర్మించుకుని సమాధుల పండుగను నిర్వహిస్తుంటారు. ప్రతి సంవత్సరం నవంబర్ 1వ తేదీన కేయిన్‌పేట సీఎస్ఐ చర్చి ఆధ్వర్యంలో ఈ సమాధుల పండుగను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. తమ పెద్దలు, పూర్వీకులు సమాధుల వద్ద సంయుక్త ప్రార్ధనలు చేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కుటుంబసభ్యులు కోరుకుని ప్రార్ధనలు నిర్వహిస్తుంటారు. అలాగే మంగళవారం కేయిన్‌పేట సీఎస్ఐ చర్చి రెవ.సీ.హెచ్. సుభాకర్ ఆధ్వర్యంలో క్రిష్టియన్‌లు సంయుక్త ప్రార్ధనలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. బ్రిటీష్‌వారు పరిపాలించే సమయంలో 1868వ సంవత్సరంలో చార్లెస్‌జాన్‌రోజ్వెల్ కుమారుడు చార్లెస్ జోసెఫ్ సమాధి, సారాకేయిన్ సమాధి 1934లో, జాజ్‌హెన్‌డ్రీవార్టర్ తదితర బ్రిటీష్ రాజుల సమాధులు ఈ ప్రాంతంలో ఉన్నాయి. ఆనాటి రాజుల పరిపాలన గుర్తుచేస్తూ నేటికి చెక్కుచెదరకుండా ఈ సమాధులు ఉండడం గమనార్హం. నేడు ఆ సమాధుల పరిసర ప్రాంతంలో క్రిష్టియన్‌లు తమ పూర్వీకుల సమాధుల వద్ద సంయుక్త ప్రార్ధనలు నిర్వహించనున్నారు.

# సీఐ మురళికి ఎంఈఎఫ్ ఆత్మీయ సన్మానం

*మధిర, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పట్ల ప్రత్యేక చొరవ చూపుతున్న మధిర సీఐ వడ్డేపల్లి మురళిని సోమవారం ఎంఈఎఫ్ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. సీఐని ఆయన కార్యాలయంలో కలిసిన జిల్లా నియోజకవర్గ స్థాయి ఎంఈఎఫ్ ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ న సంఘం జిల్లా అద్యక్షులు గురుప్రసాద్ మాట్లాడుతూ. మధిర రూరల్ పరిధిలో కోవిడ్ కాలంలో ఇతర పలు సందర్భాలలో ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా విధి నిర్వహణలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో ఆయన నిర్వహించిన పాత్ర అనిర్వచనియమైనదన్నారు. అలాగే శాంతి భద్రతల పరిరక్షణలో కూడా అత్యుత్తమ సేవలను అందిసూనత ఈ ప్రాంత అన్ని వర్గాల ప్రజల్లో మంచి గుర్తింపును పొందుతున్నారని కొనియా డారు. ఇటువంటి అధికారిని అభినందించు కోవడం తమందరి బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రకాశరావు,



కార్యదర్శి ఆనంద్, బొబ్బిలిపాటి పుల్లారావు, సర్పంచ్ కోటా రామారావు, ఎర్రుపాలెం ఎంఈఎఫ్ అధ్యక్షులు మారాబత్తుల జములయ్య, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు జిల్లా పల్లి సురేష్‌బాబు, శ్రీను, బాబురావు, సునీల్, సురేష్, గద్దల వెంకటేశ్వర్లు, ఎర్రగుంట రమేష్, రవికుమార్, రాయవరపు దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**డిప్యూటీ డీఎంహెచ్‌వో డా॥ రాంబాబు**

*మధిర, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

వైద్య సేవలు అందించడంలో విధి నిర్వహణల పట్ల నిర్లక్ష్యం వహిసేనత కఠిన చర్యలు తప్పవని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డా॥ బి రాంబాబు సోమవారం పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మండలంలోని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై అంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ పరిధిలో ఈ నెల ఒక్క డెలివరీ కూడా కాకపోవడం పట్ల అసహనానికి గురైన ఆయన పీహెచ్‌ఈ పరిధిలో గర్భిణీల వివరాలను ఈ నెలలో కాన్పు కావాల్సి న వారి వివరాలను తనకు నివేదించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు తప్పనిసరిగా జరగాలని, ఎందుకు బాధ్యతాయుతంగా ఏసీ పరిధిలోని వైద్యులు, సిబ్బంది పనిచేయాలని ఆయన ఆదేశించారు. గర్భినీ నమోదు, టీబీ పరీక్షలు శాంపిల్ కలెక్షన్‌లు, తలసేమియా బ్లడ్ పరీక్షలు ఎందుకు టార్గెట్ తక్కువగా చేస్తున్నారని ప్రశ్నించిన నాయన అనినన ప్రోగ్రాంల గురించి కొంతమంది సబ్ సెంటర్ ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్‌లను వివరణ అడిగి 100శాతం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తలసేమియా చికెల్ షేల్ ఎనిమియా ప్రోగ్రాం మానిటరింగ్ రాష్ట్ర స్థాయి అధికారి రమేష్ తలసేమియా



గురించి ఆయా పరీక్షలు గురించి సంపూర్ణంగా సిబ్బందికి వివరించి బ్లడ్ పరీక్షలు టార్గెట్ ప్రకారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బది గోలి రమాదేవి, గోవింద్ కొండయ్య, కౌసల్య, ఎఎన్ఎంలు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పరిశుద్ధ జపమాల మాత పండుగ







*కామేపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

కామేపల్లి ఆర్సీఎం చర్చిలో సోమవారం పరిశుద్ధ జపమాల మాత పండుగను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్స వాలతో క్రైస్తవ సోదరులు పండుగను జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ప్రార్ధనలకు హాజరైన కారేపల్లి విచారణ గురువులు కె.ప్రకాష్ పండుగ ప్రాధాన్యతను వివరించారు. పరిశుద్ద మరియమ్మ, లోక రక్షకుడైన యేసు క్రీస్తు సందేశాన్ని చాటి చెప్పారు. క్రైస్తవ సోదరులు జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని కోరారు. సత్ ప్రవర్తనతో మెలగాలని అన్నారు. ప్రార్ధన జీవితం ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమన్నారు. అనంతరం చిలుముల బిక్షం, మంగమ్మల జ్ఞాపకార్ధం వారి కుమారులు చిలుముల శ్రీనివాస్, సర్వయ్య, చిలుముల రమేష్, ఉపేంద్రమ్మ దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని విచారణ గురువులు ప్రకాష్ ప్రార్ధన చేసి ప్రారంభించారు. తల్లిదండ్రుల జ్ఞాపాకర్ధం జపమాల మాతా పండుగ రోజు అన్నదానం చేయటం అభినందనీయమన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ పండుగ కార్యక్రమంలో చిప్పలపల్లి పుల్లయ్య, చిప్పలపల్లి వెంకటేశ్వర్లు, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, బుట్టి ప్రభాకర్, మార్కపూడి రాంబాబు, శీలపాక వీరభద్రం, శీలపాక శేషయ్య, శీలపాక మహేష్, సిహెచ్ మార్కు, చిలుముల వీరబాబు, చిలుముల చంద్రశేఖర్, శ్రీకాంత్, గణేష్, రామకృష్ణ, మాగంటి సందీప్, ఇల్లవరపు రాంబాబు, చిప్పలపల్లి ప్రవీణ్, కనకం సురేష్, చిప్పలపల్లి ఉష, స్వరూప, శీలపాక మాధవి, మాగంటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో సిలార్ సాహెబ్‌కు ఘన సన్మానం

*కామేపల్లి, ప్రభాతవార్త:*

కామేపల్లి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్‌ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు శాలువా కప్పి సోమవారం ఘనంగా సన్మానించారు. సిలార్ సాహెబ్ మక్కా యాత్రకు బయలుదేరి వెలుతున్న శుభ సందర్భంగా వారు ఘనంగా సన్మానించి ఆయన సేవలను ప్రశంసించారు. యాత్రను దిగ్విజయంగా పూర్తి చేసుకొని రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. తమకు సంపూర్ణ సహకారం అందించి మండల అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ బానోతు సునీత, జడ్పీ సూపరిండెంట్ పసుమర్తి వెంకటసత్యనారాయణ గుప్తా, ఎంపీవో జీవీఎస్,





ఏపీవో ఏ.శ్రీరాణి, మండల పరిషత్ ఇన్‌చార్జీ పర్యవేక్షకులు మైలవరపు సాంబశివరావు, సర్పంచులు జాటోత్ జాయ్ లూసీ, అజ్మీర రాందాస్ నాయక్, జర్పల రామారావు, బాలు, మూడు దుర్గాజ్యోతి, బొడ్డు కాంతమ్మ, ఎంపీటీసీలు జి.గబ్రునాయక్, ఎం.నర్సింహారావు, సునీత, పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్, బి.రవికుమార్, అనురాధ, విజయ, భూక్యా వెంకటేష్, నెహ్రూ, మండల పరిషత్‌కు చెందిన ఐల వెంకటసత్యనారాయణచారి, బోర్ మెకానిక్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదం సర్పంచ్‌ల అప్పుల పాలు



*బోనకల్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

గత 6నెలలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామ పంచాయితీలకు నిధులు రాక సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. చేసిన పనులకు బిల్లులు రాక తెచ్చిన అప్పులతో సతమౌతూ నిరాశ ఎదురైంది. ట్రేజరీలలో వేసీనా చిన్న చితకా బిల్లులు కూడా రాక భయాందోళన చెందుతూ మానసిక వేదనకు గురి అవతున్నారు. గ్రామ పంచాయితీలకు రావాల్సి న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వివాదంతో సర్పంచ్‌లను అప్పులపాలు చేస్తున్నారని పరిషత్ కార్యాలయం వదనద దర్నా నిర్వహించి మండల ఎంపీడీవోకి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాలు సౌభాగ్యం, వైస్ ఎంపీపీ భుక్తి రమేష్, సర్పంచ్‌లు మర్రి తిరుపతిరావు, సైదానాయక్, ఆళ్ళ పుల్లమ్మ, నోములు వెంకటనర్స య్య, ఎంపీటీసీలు జోన్నలగడ్డ సునీత, అప్పారావు, కందిమళ్ళ రాధ, లక్షీపురం ఉప సర్పంచ్ గుడిలోకి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## లెక్కల మాస్టారు సుంకిరెడ్డి మృతి

*మధిర, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*



మధిర ప్రాంతంలో అనేకమంది విద్యార్ధులకు గణితం బోధించి, విద్యారంగానికి ఉత్తమ సేవలు అందించి లెక్కల మాస్తారుగా గుర్తింపు పొందిన అన్నం సుంకురెడ్డి సోమవారం మృతి చెందారు. ఈయన పట్టణంలో ఠాగూర్ స్కూల్‌ను స్థాపించి ఎందరో విద్యార్ధులను మేధావులుగా తర్చిదిద్దిన ఆయన మధిరలో గణిత బోధనలో తనదైన శైలిని కలిగి బావితరాలకు మార్గదర్శకంగా నిలిచారు. ఆయన ఆకస్మిక మరణం ఈ ప్రాంత విద్యారంగానికి తీరనిలోటని భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట్‌రెడ్డి, మున్సి పల్ వైస్ చైర్మన్ శీలం విద్యాలతతో పాటు పట్టణానికి చెందిన పలు విద్యాసంస్థల అధినేతలు పలు రాజకీయ పార్టీల నాయకులు పూర్వ విద్యార్ధులు, ఉపాధ్యాయులు ఆయన పార్ధివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు మాధవ్‌రెడ్డి, ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మధుసూధన్‌రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## జోడో పాదయాత్రకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



*మధిర, అక్టోబర్ 31, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో పాల్గొనేందుకు పార్టీ శ్రేణులు సోమవారం మధిర నుండి పెద్ద ఎత్తున తరలివెళ్ళారు. 15బస్సులలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ, గుప్త జెండాలను ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా బాలరాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధనికుమార్, షక్ర్ జహంగీర్, బిట్ర ఉద్దండయ్యా, కర్నాటి రామారావు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.




## కార్తీకమాసం తొలి సోమవారం ప్రత్యేక పూజలు

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా పాత పాల్వంచ చింతలచెర్వు కట్ట వద్ద ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగానికి అన్ని ద్రవ్యాలతో అభిషేకాలు చేపట్టారు. ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అర్చకులు జితేందర్ శర్మ, మచ్చా నాగార్జున, కబీర్, గంగుల త్రిదేవ్, బేతంశెట్టి వెంకట్‌లు పాల్గొన్నారు.

## ముగిసిన వాలీబాల్ పోటీలు

**- విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన మాజీ ఎంపీ పొంగులేటి**

**- విజేతగా ఖమ్మం (బాలురు) - నల్గొండ (బాలికలు)**

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



జాతీయస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలు అనువుగా ఉన్నాయని, ఈ జిల్లాల్లో పోటీలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంతో మాట్లాడతానని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఏడవ జూనియర్ బాలబాలికల పోటీలు సోమవారం రాత్రితో ముగిశాయి. బహుమతి ప్రధానోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... క్రీడాకారులు ఎంతో అద్భుతంగా క్రీడాకారులు పోటీల్లో తమ ప్రతిభను చూపారని, ఆటలో ఒకరు ఎక్కువ, తక్కువ కాదని, పోటీల్లో ఆ రోజు ఎవరూ ప్రతిభ చాటితే వారే విజేతగా నిలుస్తారన్నారు. మెరికల్లాంటి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని ఎంతో అద్భుతంగా రాణించడం విశేషమన్నారు. వారందరూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. బాలుర విభాగంలో ఖమ్మం - మహబూబాబ్‌నగర్ మధ్య జరిగింది. ఖమ్మం జట్టు ఘన విజయం సాధించింది. బాలికల విభాగంలో వరంగల్ జట్టుపై నల్గొండ జట్టు ఘన విజయం సాధించింది. విజేతలుగా నిలిచిన జట్ల క్రీడాకారులను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా అభినందించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా పొంగులేటి సతీమణి మాధురి మహిళా పీఈటీలు, షీటీమ్ ఎస్సై రమాదేవిలతో మాట్లాడారు. బాలికల క్రీడాపోటీలను తిలకించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్, జీఎంలు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళి, నాగబాబు, గౌస్‌పాషా, వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*చంద్రుగొండ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ మండలంలో స్వర్గీయ ఇందిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా పార్టీ కార్యకర్తలు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లోనే ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు పళ్లు బ్రెడ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడితే వచ్చే ఎనర్నికల్లో చంద్రుగొండ మండలంలో కాంగ్రెస్ జెండాల రెపరెపలాడతాయన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పరిపాలన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అధ్యక్షుడు అన్వర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాకూబ్, బడుగు శంకర్, మాజీ సర్పంచ్ సాబీర్‌హుస్సేన్, చంద్రుగొండ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జెడ్పీటీసి కొనకండ్ల వెంకటరెడ్డి, సేవాదళ్ చీఫ్ కొదుమూరు దయాకర్‌రావు, కేశబోయిన నరసింహారావు, సీనియర్ నాయకులు చంద్రు విజయ్, నల్లమోతు రమణ; షేక్ మదర్ సాహెబ్, మద్దుకూరు సర్పంచ్ పద్దం వినోద్, తిప్పనపల్లి ఉప సర్పంచ్ రామారావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు బుర్ర సురేష్, మైనార్టీ ఇస్లావత్ రుక్మిణి, బీసీ సెల్ అధ్యక్షుడు అంతటి రామకృష్ణ, యువ నాయకులు సంక శంకర్, చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు ఎస్‌కే వసీంపాషా, చాపలమడుగు మనోహర్, బడుగు చిన్ని, కృపాకర్, కుక్కమూడి ప్రసాద్, బుండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పొంగిలేటి పర్యటన

**- పలు కుటుంబాలకు పరామర్శలు**

*ములకలపల్లి,అక్టోబర్ 31,ప్రభాతవార్త :*



ఖమ్మం మాజీ ఎంపీ పొంగిలేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలో పర్యాటించారు.తొలుత ములకలపల్లిలోని శ్రీరాముల వెంకటేశ్వరరావును పరామర్శించి అక్కడ నుంచి జగన్నాధపురం పంచాయితీ నర్సపురంలో వంగా వెంకటేశ్వరరావును,టేకులగుంపులో ఇటివల మృతిచెందిన పాండ్ర నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధికసాయం అందజేశారు.పరామర్శించి వారిలో ఆయన వెంట ఎంపీపీ మట్ల నాగమణి,నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ,డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య,మండల కార్యదర్శి శనగపాటి అంజి,రైతు సమన్వయ సమితి మండల అద్యక్షులు నాగళ్ళ వెంకటేశ్వరరావు,మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి,సర్పంచ్ కారం సుదీర్‌కుమార్,ఎంపీటీసీ సున్నం సునీత,బీఆర్ఎస్ నాయకులు శనగపాటి సీతారాములు,బాల అప్పారావు, దుగ్గి సంపత్,పొన్నూరి హరి,బజ్జూరి ఈశ్వర్,గుంటూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

**-పిఆర్‌టియు ఐటిడిప ప్రతినిధి కిషన్**

*ఆళ్లపల్లి ప్రభాతవార్త:*



గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో పనిచేస్తున్న డైలి వేజ్ వర్కర్ల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని పిఆర్‌టియు ఐటిడిప ప్రతినిధి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల ఏహెచ్ఎస్ మర్కోడు ముందు డైలీ వేజ్ వర్కర్లు నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ లేకుండా అందర్నీ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పి ఇప్పుడు అదే వ్యవస్థ కొనసాగించడం సరికాదని, ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం డైలీవేజ్ వర్కర్లును రెగ్యులరైజ్ చేసి వారి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత 25 సంవత్సరాలుగా డైలి వేజ్ వర్కర్లుగా పనిచేస్తేన్న వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం మానవత్వాన్ని చూపి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. డైలీవేజ్ వర్కర్లు ఈసం నాగేశ్వరరావు, గురువమ్మా, కోటేశ్వరి, రాంబాయి పాల్గొన్నారు.

## డ్వాక్రా రుణాలు మాఫీ చేయాలి

**- డ్వాక్రా మహిళలపై బ్యాంక్ అధికారుల వేదింపులు ఆపాలి**

**- బలవంతపు నిర్బంధమైన వసూళ్లు వెంటనే ఆపాలి**

**- ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ**

*ములకలపల్లి,అక్టోబర్ 31 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా రుణాలను తక్షణమే మాఫీ చేయాలని రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ,జిల్లా కార్యదర్శి ఎం జ్యోతి డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఐద్వా మండల కమిటీ ఆద్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు.ఏపీజీవీబీ బ్యాంక్ ఎదుట రహదారిపై బైఠాయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మహిళలు డ్వాక్రా గ్రూపులు



గుర్తుకురావా అని ఆరోపించారు.ఎన్నికల సమయంలో మా ఓట్ల కోసం మా దగ్గరికి వస్తే తాట తీస్తామని హెచ్చరించారు.డ్వాక్రా మహిళలు అప్పు కట్టకపోతే బ్యాంక్ అధికారులు ఇండ్లలోకి వెళ్ళి ఇంట్లో ఉన్న సామాన్లను జప్తు చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. అభయహస్తం ,డబ్బులను వెంటనే ఇవ్వాలని,వడ్డి లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లక్షల కోట్ల రుపాయల బడా పారిశ్రమికవేత్తలకు మాఫీ చేసే పాలకవర్గలు పేద డ్వాక్రా మహిళలకు రుణమాఫీ ఎందుకు చేయరని ప్రశ్నించారు.ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళల రుణాలు మాఫీ చేస్తామని గద్దెనెక్కినాక మహిళా సమస్యలను గాలికి వదిలేసారన్నారు. సంఘం ఆద్వర్యంలో మహిళలందరూ సంఘటితమై మరిన్ని సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా మహిళలపై సీసీల గ్రామదీపికల వేదింపులు తక్షణమే ఆపాలని లేనిఎడల మహిళల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అద్యక్షురాలు మేకల అనసూర్య, మండల కార్యదర్శి బేతి అమల,తిమ్మంపేట సర్పంచ్ గౌరి లక్ష్మీ,ముదిగొండ రమాదేవి ,సమ్మక్క, విమల,సిద్దిని రమణ,భూక్య శ్రీదేవి పాల్గొన్నారు.



# సింగరేణిలో జాతీయ ఐక్యతా దినోత్సవం

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థలో జాతీయ ఐక్యతా దినోత్సవం, విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ విజలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో నిర్వహించే విజిలెనర్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 31 నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు సంస్థ వ్యాప్తంగా అన్ని ఏరియా గనరులు, డిపార్ట్‌మెంట్‌లలో విజిలెన్స్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. డైరెక్టర్ (ఆపరేషన్స్) చంద్రశేఖర్, డైరెక్టర్ (ఈఅండ్ఎం) సత్యనారాయణరావులు పాల్గొని మాట్లాడారు. దేశ తొలి హోంమంత్రి, ఉప




ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో జీఎం పర్సనల్‌లు బసవయ్య, ఆనందరావు, జీఎం విజిలెన్స్ పిచ్చయ్య శాస్త్రీ, టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్‌లో వల్లభాయ్‌పటేల్ జయంతి

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



స్వాతంత్ర్యం అనంతరం సంస్థానాలు భారతదేశంలో విలీనం కావడానికి కృషి చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పటేల్ జయంతిని నిర్వహించారు. కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏక్తాదివస్‌లో భాగంగా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యాతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాల నియామక అభ్యర్థులకు ధరఖాస్తుల ఆహ్వానం

*కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
పోలీస్ ఉద్యోగాల నియామకం కోసం శారీరక దారుఢ్య, ఫైనల్ రాత పరీక్షలకు ఎంపికైన కార్మికుల పిల్లల కోసం సింగరేని సేవా సమితి ఆధ్వర్యంలో కార్పోరేట్, కొత్తగూడెం ఏరియాలోని సేవా సమితి ద్వారా ఉచిత శిక్షణ కోసం ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. రుద్రంపూర్ జయశంకర్ స్టేడియంలో 45 రోజుల పాటు ఉచిత దేహదారుఢ్య శిక్షణ ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## కేటీపీఎస్‌లో ఏక్తాదివస్

*పాల్వంచ, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల ఇంచార్జి సీఈ కాటం సంజీవయ్య ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ 147వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్ఈలు సంజీవయ్య, మోక్షవీర్, కృష్ణ, వరప్రసాద్, అనీల్‌కుమార్, ఎస్‌పీఎఫ్ ఏసీపీ జంగయ్యలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో వల్లభాయ్ పటేల్ జయంతి

*పాల్వంచ క్రైం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని నిర్వహించారు. మహనీయుని సేవలను కొనియాడారు. సీఐ నాగరాజు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరినంపచారు. పట్టణ పోలీస్ సిబ్బంది, స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ ఎస్సై నరేష్, రూరల్ ఎస్సై శ్రీనివాస్, ములకలపల్లి ఎస్సై సురేష్, పట్టణ 2వ ఎస్సై ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



## మోడీ ప్రభుత్వంపై కార్మికులు తిరగబడాలి: సాబీర్‌పాషా

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
కార్పోరేట్ శక్తులను తరిమికొడితే కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై శ్రామికులు తిరగబడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశం నుంచి కార్పోరేట్ శక్తులు, పెట్టుబడిదారులను తరిమికొడితేనే కార్మిక వర్గానికి , ప్రభుత్వ రంగ సంస్థలకు మనుగడు ఉంటుందన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్పోరేట్ యజమానులకు అనుకూలంగా మార్పులు చేస్తూ శ్రామిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని



విమర్శించారు., ఎన్నో పోరాటాల పలితంగా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా చేసి కార్మిక హక్కులను హరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, శ్రీనివాసరెడ్డి, వీరస్వామి, వంగా వెంకట్, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, నగేష్‌లు పాల్గొన్నారు.

## ఏజెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి



*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్నటువంటి గిరిజన అభ్యర్థులకు వెంటనే ఏజెన్సీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఏజెన్సీ పరిరక్షణ కమిటీ నాయకులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని వినతి పత్రాన్ని అందించారు. గిరిజన అభ్యర్థులు రాత పరీక్షలో పెద్ద ఎత్తున ఉత్తీర్ణత సాధించారని, వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం నవంబర్ 10వ తేదీ వరకు గడువు ఇవ్వడం జరిగిందని, జిల్లాలో ఉన్న మండలాల్లో ఎక్కడా కూడా తహసీల్దార్లు ఏజెన్సీ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని అన్నారు. వారిని విచారించగా సర్టిఫికెట్లు మంజూరుకు తమకు ఎలాంటి ఆదేశాలు రాలేదని తహసీల్దార్లు చెప్తున్నారని, తమకు న్యాయం చేయాలని జిల్లా కన్వీనర్ బానోత్ వేణుగోపాల్ కోరారు.

## ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద గాంధీజీ విగ్రహానికి ఏర్పాటు చేయించాలి

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి ఇల్లెందు - కొత్తగూడెం - పాల్వంచ మూడు రహదారులు కలిసే ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేయించాలని పాల్వంచ ఆర్టిస్ట్ అసోసియేసన్ నాయకులు కోరారు.సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. జాతీయ రహదారిపై సెంటర్‌లో మూడు రోడ్ల మధ్య ఎక్కడలేని విధంగా ఇల్లెందు, భద్రాచలం, పాల్వంచ, మణుగూరు,



పెద్ద పట్టణాలకు ఎక్కడా లేదని, జిల్లా హెడ్ క్వార్టర్స్ అయిన కొత్తగూడెంలోనే ఉందని, కాబట్టి 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కాపర్తి రాంబాబు, బట్టు శ్రీరాం, ఓదేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
స్వర్గీయ ఇందిరగాంధీ వర్ధంతిని పాల్వంచ దమ్మపేట సెంటర్‌లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు బీఎన్ చారీ, చాంద్‌పాషా, పూనెం అనుదీప్, బద్ది కిషోర్, శెట్టిపల్లి వెంకట్, లోగాని మురళి, చంద్రగిరి సత్యనారాయణ, రాము నాయక్‌లు పాల్గొన్నారు.

## దాస్‌గుప్తా ఆశయాల సాధనకు పునరంకితం కావాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*



శ్రమైక జీవన సౌందర్యం కోసం అనునిత్యం పాటుపడిన నిరంతర శ్రామికుడు గురుదాస్ దాస్‌గుప్తా అని, కార్మిక వర్గానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు., ఏఐటీయూసీ మాజీ ప్రధాన కార్యదర్శి గురుదాస్‌దాస్ గుప్తా 3వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మాలపాటి శేషయ్య, గుత్తుల సత్యనారాయణ, వంగా వెంకట్, వీరస్వామి, గట్టయ్య, క్రిష్టాఫర్‌లు పాల్గొన్నారు.

## బేషరతుగా టీఎన్‌జీవో సంఘానికి క్షమాపణ చెప్పాలి

*కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:*
ఉద్యోగ సంఘాలు అమ్ముడుపోయాయన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలపై టీఎన్‌జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అమరనేని రామారావు, కంచర్ల సాయిభార్గవ్‌లు మండిపడ్డారు. ప్రతీ వ్యవస్థకు ఒక విధానం ఉంటుందని, అలాగే అమ్మడం కొనడం బీజేపీ పార్టీ విధానమని, బహుళా వారిలాగానే ఉద్యోగ సంఘాలు కూడా ఉంటాయని అనుకుంటున్న ట్టున్నాయ్యారు. దయచేసి ఒక సారి నిమ్స్‌లో న్యూరాలజిస్టును సంప్రదించాలని, ఎందుకంటే గతంలో ఇలానే అడ్డగోలుగా మాట్లాడితే వారికి సవివరంగా వివరించామని, మళ్లీ మాట్లాడితే భాష లోపం అనుకొని మా రాష్ట్ర అధ్యక్షుడు రాజేందర్ స్పష్టమైన తెలంగాణ భాషలో బదులిచ్చారని అన్నారు. కానీ ఈసారి ఉపేక్షించేది లేదని, వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు.



# రైతులకు ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ జరగాలి

**- కలెక్టర్ అనుదీప్ ఆదేశం**





**కొత్తగూడెం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో పౌర సరఫరాల శాఖ, సంస్థ ఆధ్వర్యంలో వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై డీఆర్‌డీవో, సహకార శాఖ, జీసీసీ, మార్కెటింగ్, వ్యవసాయ, తూనికలు, కొలతలు, రైస్ మిల్లులు తదితర శాఖలతో ఆయన సమీక్షించారు. జిల్లాలో 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందనే అంచనాతో 148 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అవసరాన్ని బట్టి అదనపు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతన్న పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పనకు ప్రభుత్వం ఏ, బీ గ్రేడ్ రకాలుగా ప్రకటించి మద్దతు ధర కల్పించినట్లు చెప్పారు. ఏ గ్రేడ్ రకానికి రూ.2060, బీ గ్రేడ్ రకానికి రూ.2040 మద్దతు ధర కల్పించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాధ్, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీసీవో వెంకటేశ్వర్లు, జీసీసీ మేనేజర్ వాణి, తూనికలు అధికారి మనోహర్, డీఏవో అభిమన్యుడు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మీషన్స్ కోసం స్పెషల్స్ డ్రైవ్ నవంబర్ 1న ఉంచి 10వ తేదీ వరకు అవకాశం ఉందని, ఆసక్తి ఉన్న అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అడ్మీషన్ పొందాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. డీఈవో సోమశేఖరశర్మ మాట్లాడుతూ... ఆసక్తి ఉన్న అభ్యాసకులు వివరాలు కోసం తమ సమీపంలో ఉన్న ఓపెన్ స్కూల్స్ సెంటర్లను లేదా ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ మద్దినేని పాపారావును ఫోన్ నంబర్ 8008403522 నంబర్‌ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఇంచార్జి కో ఆర్డినేటర్ సైదులు పాల్గొన్నారు.



## సర్ధార్ వల్లబాయ్ పటేల్ మహనీయుడు

**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సర్ధార్ వల్లబాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవ కార్యకమాన్ని సోమవారం ఘణంగా నిర్వహిం చారు. తొలుత ఏరియా జీఎం జి.వెంకటేశ్వ రరెడ్డి సర్ధార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీ యులు సర్ధార్ వల్లబాయ్ పటేల్ అని ప్రతి సంవత్సరం వారి జయంతిని దేశం అంతటా ఏక్తా దివస్ జరుపు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరి యా ఇంజనీయర్ ఫిజిరాల్డ్, డీజీఎంలు కె.వెంక ట్రావ్, ఎస్.రమే ష్, శ్రీనివాసరెడ్డి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

**-జాతీయ ఐక్యత ర్యాలీ....**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం ఆజాదీ క అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా సర్ధార్ వల్లబాయ్ పటే ల్ 145వ జన్మదినోత్సవం సందర్భంగా పీవీ కాలనీలో జాతీయ ఐక్యత ర్యాలీ నిర్వ హిం చారు. కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ ఎం కళ్యా ణి, సంక్షేమ అధికారి డి.నరేష్, పాఠ శాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు సారపాకలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**సారపాక, ప్రభాతవార్త :** బూర్గంపహాడ్ మండలం సారపాకలో మంగళవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సబ్‌స్టేషన్ మరమ్మత్తులలో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఎస్పీ కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం



**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:** దేశ రక్షణ, సమగ్రత కోసం ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్పీ పూల మాల వేసి నివాళులర్పించారు., బ్రిటీష్ పాలన అనంతరం ఎన్నో స్వతంత్ర రాజ్యాలుగా ఉన్న భారత భూభాగాన్నితన చాణుక్యతతో, ధృఢమైన నిర్ణయాలతో ఏకం చేసి దేశ రక్షణ కోసం, సమగ్రత కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయిమనోహర్, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు స్వామి, రాజు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్, ఏవో వెంకటేశ్వర్లు, ఆర్‌ఐలు ప్రసాద్, సోములు, కామరాజు, నాగేశ్వరరావు, ఐటీ, డీసీఆర్‌బీ, ఎస్‌బీ, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయం

**-నేరాల నివారణ,ప్రజల రక్షణకే కార్డన్ సెర్చ్**

**-మణుగూరు డీఎస్పీ.రాఘవేంద్రరావు**



**మణుగూరు క్రైమ్,అక్టోబర్ 31 ప్రభాతవార్త:** ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయమని ప్రజల రక్షణ,నేరాల నివారణకే ప్రతి గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు మణుగూరు డీఎస్పి రాఘవేంద్రరావు అన్నారు. సోమవారం డీఎస్పి రాఘవేంద్రరావు పర్యావేక్షణలో సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున మణుగూరు మండలం బాపనకుంట గ్రామంలో సుమారు 30మంది పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను,రెండు ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా డీఎస్పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. ప్రతి గ్రామాన్ని నేర రహిత గ్రామంగా చేసేందుకు ఇలాంటి తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని,ఓటిపి నంబర్లు ఎవ్వరికి చెప్పవద్దని వాటివల్ల జరుగుతున్న నష్టాలు,నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గ్రామస్తులకు వివరించారు. ముఖ్యంగా యువత గంజాయి లాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులు వారిని గమనించాలన్నారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మద్యం తాగి,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపరాద్దన్నారు. గంజాయి సేవించిన,రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు తెలియ జేయాని వివరాలను గోప్యంగా ఉంచుతా మన్నారు. శుభకార్యాలకు,దూర ప్రయాణాలు చేసినప్పుడు విలువైన వస్తువులను జాగ్రత్త పరుచుకుని వెళ్లాని సూచించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో మణుగూరు సిఐ.ముత్యం రమేష్, బయ్యారం సిఐ.రాజ్‌గోపాల్,అశ్వాపురం సిఐ.శ్రీనివాస్. మణుగూరు ఎస్సైలు రాజ్‌కుమార్, పురుషోత్తం, అశ్వాపురం ఎస్సై జితేంధర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ధర్నా

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 31 - ప్రభాతవార్త:**



2018 ధరణి చట్టం వల్ల కలిగిన సమస్యలను రద్దు చేయాలని మండలంలోని పాండురంగాపురం గ్రామం ప్రజలు కోరారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. తాము గత 80 సంవత్సరాల నుంచి మా గ్రామంలో తాము వ్యవసాయం చేసుకుంటున్నామని, రికార్డులో రెవెన్యూలో గత 80 సంవత్సరాలుగా వస్తున్నామని, కానీ మా గ్రామంలో మాకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాలేదన్నారు. పైగా 2018 సంవత్సరం నుంచి రెవెన్యూ రికార్డులు వ్యవస్థను క్లోస్ చేసి పహణీ నకళ్ల ఇవ్వడం లేదని, దానివల్ల మాకు అన్ని హక్కులను కోల్పోఉయామన్నారు. కాబట్టి ధరణి చట్టం ప్రకారం తమ రెవెన్యూ గ్రామంలో ఉన్న భూమిని మొత్తం ప్రొహిబిటెడ్‌లో చేర్చారని, తమ భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని గ్రామానికి చెందిన దాసరి రమేష్, వీఎస్ రాజ్, తిరుపతయ్య, రాములు కోరారు.

## ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ హైద్రాబాద్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఐటిఐలలో మిగిలిన సీట్లకు కౌన్సిలింగ్ చేపట్టి మెరిట్ ప్రకారం భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వ ఆర్‌ఐటిఐ కృష్ణసాగర్ ఎల్.లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్‌ఐటిటి కృష్ణసాగర్‌లో ఎలక్ట్రీషియన్ -07, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ -16, సీవోపీఏ -41 సీట్లు కలవని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఇప్పటికే నమోదు చేసుకున్న అధ్యక్షులు మళ్ళీ నమోదు చేసుకోనవరం లేదని వారు కన్వీనర్ కోటా కింద కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని అన్నారు. హెచ్‌టీటీపీఎస్://ఐటిఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా నవంబర్ 3వ తేదీ ఉదయం 10 గంటలలోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ సెట్, ఆన్‌లైన్ ధరఖాస్తు ప్రింట్ కాపీలతో ప్రభుత్వ ఆర్‌ఐటిటి కృష్ణసాగర్‌లో 03.11.2022న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల లోపు కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని, అభ్యర్థులు 10వ తరగతి పాసై 01.08.2022 నాటిని 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు.

## అక్షర చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట బాధితుల ఆందోళన

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట సోమవారం చిట్ ఫండ్ బాధితులు ఆందోళనకు దిగారు. ఈనెల 31వ తేదీన చిట్టి పాడిన డబ్బులు ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేశారని, చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే మాకు న్యాయం చేయాలని కోరారు.

# ఈవీఎంల తరలింపునకు చర్యలు

**-కలెక్టర్ కార్యాలయం తరలింపులో యంత్రాంగం నిమగ్నం**

**-త్వరలో అందుబాటులోకి రానున్న జిల్లా నూతన కలెక్టరేట్**



**ఖమ్మం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
ప్రస్తుతం కొనసాగుతున్న కలెక్టరేట్ భవనం మెడికల్ కళాశాలకు కేటాయించడంతో ఈ భవనంలో ఉన్న సామాగ్రిని ఇతర ప్రాంతాలకు తరలించేందుకు అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఒక్కొక్కటిగా సామాగ్రిని తరలించే పనిలో ఉన్నారు. వివెంకటాయపాలెం సమీపంలో నూతన కలెక్టరేట్ సముదాయ భవనం దాదాపు పూర్తికావస్తున్న నేపథ్యంలో అక్కడకు మకాం మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కాగా కలెక్టరేట్ వెనుకభాగంలో ఉన్న ఈవీఎం గోడాంను ఖాళీ చేయనున్నారు. ఈవీఎంలను జిల్లా పరిషత్ కార్యాలయంకు సంబంధించిన గోడాంకు తరలించే పనిలో ఉన్నారు. ఈ గోడాంలో ఉన్న ఫైల్స్‌ను, ఇతర సామాగ్రిని జిల్లా అధికారులు ట్రాక్టర్ల సహాయంతో తరలిస్తున్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఉన్న గోడాంను శుభ్రపరిచి అందుకు అవసరమైన వసతులను సమకూర్చి ఈవీఎం బాక్స్‌లను అక్కడకు తరలించనున్నారు. తొలి దశలో ఈవీఎంలను భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ సముదాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగించే ఏర్పాట్లలో భాగంగా ఈ సముదాయాన్ని త్వరలోనే ఖాళీ చేయనున్నారు. కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న ఖాళీ స్థలాలలో మెడికల్ కళాశాలకు సంబంధించిన నూతన భవన నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మరి కొన్ని రోజుల్లోనే నూతన కలెక్టరేట్ భవన సుముదాయంలోకి మారనుంది.






## ఖమ్మంలో జాతీయ ఐక్యత ర్యాలీ

**ఖమ్మం, అక్టోబర్ 31ప్రభాతవార్త:**
జాతీయ ఐక్యతా దినోత్సవం (సర్దార్ వల్లబాయ్ పటేల్ జయంతి)ని పురస్కరించుకుని భారతదేశంలో ఐక్యత రన్/ర్యాలీ నిర్వహించాలని ప్రణాళికతో అజాదీకా అమృత మహోత్సవ్ వేడుకల్లో భాగంగా సోమవారం సర్దార్ పటేల్ స్టేడియం నుండి లకారం ట్యాంక్ బండ్ వరకు యూనిటీ రన్ నిర్వహించారు. ఇట్టి రన్‌ను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పరంధామరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు, ఎన్‌సిసి జితేందర్ సుబేదారి, నేహ్రుయువ కేంద్రం అధికారి అన్వేష్ చింతల జెండా ఊపి ప్రారంభించారు. సర్దార్ వల్లబాయ్ పటేల్ భారదేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడమే కాకుండా వివిధ రాష్ట్రాలలోని రాచరిక వ్యవస్థలను, జాగీర్తను రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడంలో అసమానమైన కృషి చేశారని వారు తెలిపారు. రన్‌లో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సీనియర్ సిటిజన్స్, నెహ్రూ యువ కేంద్రం సిబ్బంది బానుచందర్, వాలంటీర్స్ నాగచారి, మోహన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ విజేతలు

**స్తంభాద్రి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ విజేతలుగా ఎన్నికైన వారికి ఎస్ఐ బాణాల రాము సర్టిఫికెట్లను సోమవారం అందజేశారు. ఖమ్మం డిస్ట్రిక్ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు ప్రశాంతంగా ముగిశాయి. రోటరీనగర్ విజయ డెయిరీ ప్రాంగణంలో సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో మాస్టర్ రామకృష్ణ శిక్షణలో విద్యార్థిని, విద్యార్థులు మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా స్పెషల్ డివిజన్ ఎస్ఐ రాము సమక్షంలో మెడల్స్ సాధించిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు.

## హార్వెస్ట్ స్కూల్ ఆధ్వర్యంలో యూనిటి రన్

**ఖమ్మం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
స్వతంత్ర్య భారత ప్రప్రథమ హోంశాఖ మంత్రి సర్దార్ వల్లబాయ్‌పటేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న రాష్ట్రీయ ఏక్తా దివస్ జరుపుకోవడం జరుగుతుంది. దానిలో భాగంగా సోమవారం సర్దార్ వల్లబాయ్‌పటేల్ స్మృత్యర్థం దేశ ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని, నమ్మకాన్ని, దేశ భద్రత, ఐక్యత, సమగ్రతలను చాటేందుకు కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు నేడు తలపెట్టిన యూనిటి రన్‌లో హార్వెస్ట్ విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇల్లందు క్రాస్‌రోడ్, జిల్లా కోర్ట్, విఆర్‌కె సిల్క్ మమత రోడ్‌లోని ట్యాంక్ బండ్ మీదుగా పాఠశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిఈటీలతో




కొనసాగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిమారత్, ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం 540కి పైగా ఉన్న సంస్థానాలను ఏకం చేసి భారతదేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లబాయ్ పటేల్ చేసిన కృషిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థి

**విద్యావిభాగం ఖమ్మం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌లో గ శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియడ్ పాఠ శాలకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి కరాటే పోటీలలో సత్తా చాటారు. ఇటీవల ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తరామదాసు కళాక్షేత్రంలో ఈ పోటీ నిర్వహించడం జరి గింది. ఈ పోటీలలో అండర్–14 విభాగంలో పాఠశాలకు చెందిన 6వ తరగతి చదువుతున్న పోతగాని లోకేష్ కరాటే బ్లాక్ బెల్ట్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థితో పాటు శిక్షకుడు రామ కృష్ణను శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెం పాటి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. మా విద్యార్థులు చదవులకే కాక ఇలాంటి పోటీలలో కూడా పాల్గొంటూ సర్వతోముఖాభివృద్ధితో ఎదుగుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టీఎల్ఎన్ శర్మ, వైస్‌ప్రిన్సిపాల్ రామక్రిష్ణారెడ్డి, డీన్ కేవీఆర్, ఐపియల్ ఇంచార్జ్ రాజశేఖరరెడ్డి, సి బ్యాచ్ ఇంచార్జ్ నవీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కామాంధుల్ని కఠినంగా శిక్షించాలి

**-దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కమిటీ**



**రఘునాథపాలెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
సమాజంలో నిత్యం ఎదో ఒక చోట చిన్నారులపై జరుగుతున్న అత్యాచారయత్నాలు, మహిళలపై జరుగుతున్న వివక్షత రూపుమాపాలని ఎన్ని చట్టాలు చేసిన అఘాయిత్యాలు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ కమిటీ జిల్లా చైర్మన్ కావేటి రేవతి ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఈ మేరకు ఖానాపురం పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు లిఖితపూర్వకంగా సమర్పించారు. కామాంధులను కఠినంగా శిక్షించాలని కేసీఆర్ టవర్స్‌లో చిన్నారిపై జరిగిన అత్యాచారయత్న సంఘటనలో బాధ్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటువంటి కామాంధుల మధ్య చిన్నారులను కాపాడుకోవడం తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు పమ్మి అనిత, గణేష్, జ్యోతి, లీగల్ అడ్వైజర్ శృతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో ఇందిరాగాంధీ వర్ధంతి

**-నివాళులర్పించిన పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాయల నాగేశ్వరరావు**

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
భారత మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ ఇందిరాగాంధీ 38వ వర్ధంతిని సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాయల నాగేశ్వరరావులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్యవాదం, సర్వమత సమ్మేళనం, ప్రజాస్వామ్యం వంటి విషయాలలో ఇందిరా గాంధీ తన పట్టును ఏనాడు సడలన్విలేదని, అట్టడుగు బలహీన వర్గాల ప్రజలను ఉద్ధరించి ప్రజాస్వామిక వ్యవస్థకు పునాధి వేసిన ఘనత ఇందిరాంగాంధీకే దక్కుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన ఇందిరాగాంధీ భారతేశాన్ని



సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధి పరిచారన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు 20 సూత్రాల ఆర్థిక పథకం ప్రవేశపెట్టి అట్టడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేసిన నాయకురాలు ఇందిరాగాంధీ అన్నారు. తదుపరి పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు, జిల్లా నాయకులు వడ్డెబోయిన శంకర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలే లక్ష్యంగా పలు కీలక సంస్కరణలు ఎతో ధైర్యంగా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు యస్‌డి హుస్సేన్, మూదుముంతల గంగరాజ్ యాదవ్, సంపటం నర్సింహారావు, రేణుక శ్రీనివాస్, యం.వెంక్న పాల్గొన్నారు.

## దీపావళి ప్రమాద బాధితుడికి చేయూత

**-వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం**

**రఘునాథపాలెం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
దీపావళి పండుగ రోజున బాణాసంచా కాలుస్తూ తీవ్రంగా గాయపడిన విద్యార్థికి మానవతా దృక్పథంతో వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి చేయూతనిచ్చారు. పేద కుటుంబానికి చెందిన మగతాల దినేష్ అనే విద్యార్థి రఘునాథపాలెం మండలం చిమ్మపుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి చదువుకుంటున్నాడు. దీపావళి రోజున ప్రమా దవశాత్తు మంటలు చెలరేగి మొకాలికి, శరీరం కాలి తీవ్రంగా గాయ పడ్డా డు. విద్యాలయంలో చదువుకుంటున్న బాధితుడికి ఉపాధ్యా యుల ంతా కలిసివసూలు చేసిన రూ. 10వేల నగదును తల్లిదండ్రులకు అందజేశారు.






## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*



మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అధ్వర్యంలో భారతదేశ తొలి మహిళ ప్రధాని స్వర్గీయ ఇంధిరాగాంధీ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్‌కుమార్ ఇంధిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, కొర్స ఆనంద్, కాటబోయిన నాగేశ్వర్‌రావు, కూరపాటి సౌజన్య, గొల్ల సాంబయ్య, కలబోయిన మాధవరావు, కలబోయిన సుబ్రహ్మణ్యం, సంపత్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమైక్యత ర్యాలీ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*



జాతీయ సమైక్యత కోసం కృషి చేసిన ఉక్కు మనిషి సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతి పురస్కరించుకుని సోమవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు సమైక్యత ర్యాలీ నిర్వహించారు. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ ఎస్.రమేష్‌బాబు, జి.రామతిరుపతి, పి.భాస్కర్‌రావు, అశోక్ శివకుమార్, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, శిరీష పాల్గొన్నారు.

## విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్ల కార్యాలయ ఆవరణలో సోమవారం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఈ నెల 6 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అవినీతి రహిత సమాజం కొసం కృషి చేయాలన్నారు. తొలుత ఆయా గనులు, డిపార్టుమెంట్ల వద్ద అవినీతి నిర్మూలనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా ఇంజనీయర్ ఫిజిరాల్డ్, డీజీఎంలు కె.వెంకట్రావ్, ఎస్.రమేష్, శ్రీనివాసరెడ్డి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, కోటా శ్రీనివాసరావు, పాల్గొన్నారు.




# పెట్రోల్, డీజిల్ పెంపునకు నిరసనగా భారీ ర్యాలీ

**ప్రజలపై మోపుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి**

**టీఆర్ఎస్ పార్టీ యువజన విద్యార్థి విభాగాల నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*

కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా మణుగూరు పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి, సింగరేణి కాంట్రాక్టు ఓబీ యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ బైకును తాళ్లతో లాక్కుంటూ నిరసన ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయా విభాగాల నాయకులు మాట్లాడుతూ జీడీపీ పెంచమంటే కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించాలన్నారు.



రాష్ట్ర ప్రజలను రోడ్డుపైకి తీసుకువచ్చిన ఘనత మోడీ సర్కారుకే దక్కుతుందన్నారు. ప్రజా ఉద్యమాలకు కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతుందన్నారు. దేశాన్ని కాపాడి ముందుకు నడిపించే శక్తి సీఎం కేసీఆర్‌కు మాత్రమే ఉందని, దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ క్రియాశీలక పాత్ర పోషించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్వీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎన్ఎన్ రాజు, పినపాక నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు మట్టపల్లి సాగర్‌యాదవ్, యువజన విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ బోశెట్టి రవి ప్రసాద్, నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు తాళ్లపల్లి రాహుల్‌గౌడ్, మణుగూరు మండల, పట్టణ నాయకులు గుర్రం సృజన్, సిలువేరు వెంకటేశ్, పెద్దబోని రాజేష్‌యాదవ్, సింగరేణి ఓబీ కాంట్రాక్టు యూనియన్ ప్రసిడెంట్ తురక రామకోటి, సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్‌రెడ్డి, బోనోతు రమేష్‌నాయక్, సాయిచరణ్, దుర్గా ప్రసాద్, శ్రీనుదొర, భరత్, మారోజు రమేష్, కాట్రగడ్డ సురేందర్, కట్టా రాజుకుమార్, రాము, నాగరాజు, రాజు, సంగీత్, నాగరాజు, అశోక్, మహేష్, శివ, రవి, వంశీ పాల్గొన్నారు.



## మణుగూరు ఏరియా ఎస్టీ లైజన్ ఆఫీసర్‌గా సతీష్

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్టీ లైజన్ ఆఫీసర్‌గా ఇస్లావత్ సతీష్ నియామకం పట్ల గిరిజన ఉద్యోగులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీకే ఓసీ బేస్ వర్కు షాపు ఎస్టీ ఉద్యోగులు సతీష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు కృష్ణ, జగన్, సురేష్, వట్టం కృష్ణయ్య, బానోతు సంతోష్, గుగులోతు లక్ష్మి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ



*మణుగూరు రూరల్,అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలంగాణ చౌరస్తాలో మణుగూరు డీఎస్పి రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం పట్టణ ప్రజలు,అధికారులచే జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ... నేను దేశ ఐక్యతను,సమగ్రతను,భద్రతను కాపాడేందుకు అంకితమౌతానని, నా దేశ పౌరులందరిలో ఈ సందేశాన్ని వ్యాప్తి చేయడానికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 31న భారతదేశంలో జాతీయ ఐక్యతా దినోత్సవం(రాష్టీయ ఏక్తా దివస్) జరుపుకుంటున్నామన్నారు. శాంతి, సమైక్యత, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించుకోవాలని ఇదే సర్ధార్ పటేల్‌కు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ఈ జాతీయ ప్రతిజ్ఞ కార్యక్రమంలో మణుగూరు సిఐ.ముత్యం రమేష్, ఎస్సైలు రాజ్‌కుమార్, పురుషోత్తం, అశ్వాపురం, బయ్యారం సిఐలు,పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతాదినోత్సవం

*అశ్వాపురం,అక్టోబర్31,ప్రభాతవార్త*

స్వాతంత్ర్య సమరయోధులు,ఉక్కుమనిషి సర్ధార్ వల్లబాయిపటేల్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం జాతీయ సమైక్యతాదినోత్సవాన్ని తహశీల్దార్ వి సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.మన కర్తవ్యాన్ని నెరవేర్చడంతో పాటు దేశ సమైక్యతకు కృషి చేస్తామని రెవెన్యూ సిబ్బందిచే తహశీల్దార్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మల్లెలమడుగు సర్పంచ్ కోడి కృష్ణవేణి,ఉపసర్పంచ్ చావా వీరరాఘవులు,ఆర్ఐలు నాగమణి, రాజేశ్వరరావు, మేఘమాల, బారతి,వీఆర్ఏలు నాగయ్య ,ప్రదీప్, నరేష్, రాజ్‌కుమార్, కొండా, వెంకటేశ్వర్లు, హరీష్ పాల్గొన్నారు.



## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు ఓసీ, కేఎల్ మహేంద్రా భవన్ల వద్ద జెండాలు ఎగురవేశారు. అనంతరం మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందే అనేక చట్టాలు, హక్కులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాడి కార్మిక వర్గం సాధించుకుందన్నారు. సింగరేణి కాలరీస్ నిజాం పాలనలో స్వాతంత్ర్యానికి పూర్వమే సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థగా ఏర్పడటానికి ఏఐటీయూసీ పోరాటం చేసిందన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల సింగరేణి సంస్థ అస్థిత్వం కోల్పోయే పరిస్థితి రాబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి ఆఫీస్ బేరర్స్ కందిమల్ల రామయ్య, రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, ఫిట్ సెక్రటరీలు గొప్ప సుధాకర్, జి.శ్రీనివాస్, డి.మల్లేష్, గోలి గంగాధర్, ఎ.సురేందర్, సందీప్, ప్రసాద్, కోటేశ్వరరావు, నవీన్, సుధాకర్ పాల్గొన్నారు.



# విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ప్రారంభించిన జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను సోమవారం నుంచి నవంబర్ 6వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా జీఎం కార్యాలయంలో జీఎం ఎం.షాలేమురాజు ప్రారంభించారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ అవినీతి రహిత నవభారత దేశ నిర్మాణంలో భాగంగా సింగరేణిలో విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అవినీతి రహిత భారత దేశం – అభివృద్ధి చెందిన దేశం అనే నినాదంతో సింగరేణి ముందుకు వెలుతుందని సింగరేణిలో అవినీతి అరికట్టే విధానంలో భాగంగా నగదు రహిత విధానం, సీసీ కెమెరాలు, కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానలను ప్రవేశపెట్టామని తెలిపారు. రిక్రూట్మెంట్, కొనుగోళ్లు, బొగ్గు రవాణా, కాంట్రాక్టులు మొదలైన వాటిలో ఎటువంటి అవకతవకలకు తావులేకండా పారదర్శకంగా జరగేందుకు సంబంధిత విభాగాలతో కలిసి పనిచేసి, సంస్థాగత కార్యకలాపాల సక్రమ నిర్వహణలో సంస్థకు సహకరిస్తున్నాయన్నారు. ప్రతి ఉద్యోగిలో వ్యక్తిగతంగా మార్పు రావాలని, తద్వారా సిగరేణిలో అవినీతిని అరికట్టేందుకు ప్రతి ఉద్యోగి దోహదపడాలని అన్నారు. వివిధ గనులు, విభాగాలలోని ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. సింగరేణిలో వస్తువుల కొనుగోళ్లు పారదర్శకతను పెంచి అవినీతికి ఆస్కారం లేకుండా చేయడం జరుగుతోందని, ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచనపై పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. జేకే ఓసీ, కేవోసీ గనులు, అన్ని విభాగాల్లో విభాగ అధిపతులచే విజిలెన్స్ వారోత్సవాలను ప్రారంభిస్తూ అధికారులు, ఉద్యోగులందరూ పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఎజీఎం ఇఅండ్ఎం ప్రభాకరరావు, ఏజీఎం ఐఈ గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఇతర విభాగాల అధిపతులు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీకి ఘన నివాళి





**ఇల్లెందు, ప్రభాతవార్త :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 38వ వర్ధంతి సందర్భంగా ఇల్లెందులోని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘన నివాళి అర్పించారు. పార్టీ కార్యాలయంలో వద్ద ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం జగదాంబ సెంటర్లో, గోవింద్ సెంటర్లో ఉన్న విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ ప్రధానికిగా దేశానికి ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన నాయకురాలని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీల కోసం సంక్షేమ పథకాలు, బ్యాంకుల జాతీయకరణలాంటి ప్రజా అవసరాలను చేపట్టిన ప్రధానిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అదే స్ఫూర్తితో కలిసికట్టుగా ముందుకు వెళ్లి పార్టీని రాబోయే ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, ఉపాధ్యక్షుడు జట్టి కిషోర్, ఐజాక్, నాయకులు ఆవునూరి శంకర్, లింగంపల్లి శ్రీనివాస్, మసూద్, మహమూద్, ఆర్.జగన్నాథం, గొడుగు వేణు, వర్మ, వెంకటనారాయణ, చెంచమ్మ, ఈసం లక్ష్మణ్, ప్రశాంత్, సలీం, కృష్ణ, కమల్, అమన్ లు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో ప్రభుత్వ రంగాన్ని దివాలా తీస్తున్నారు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** దేశంలో కార్మికుల హక్కుల కోసం 1920 అక్టోబర్ 31న బొంబాయి కేంద్రంగా ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలాలజపతిరాయ్, నెహ్రూ, దివాన్ చమన్‌లాల్, ఎస్ఏ డాంగే, ఇంద్రజిత్ గుప్తా తదితరుల నాయకత్వాన ఏఐటీయూసీ ఆవిర్భవం నుంచి అనేక ఉద్యమాల నిర్వహించి అనేక చట్టాలు సాధించిన చరిత్ర ఏఐటీయూసీది అని సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుగులోత్ రాంచందర్ అన్నారు. టేకులపల్లి మండలంలో సోమవారం జరిగిన ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కార్యాలయంలో రాంచందర్ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోయగూడెం ఓసీపీలో ఘనంగా నిర్వహించి యూనియన్ పతాకాన్ని ఈపీ పిట్టర్ లక్ష్మయ్య ఆవిష్కరించారు. ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్‌అహ్మద్ మట్లాడుతూ బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం వచ్చాక దేశ ప్రజల సొమ్ముతో నెలకొల్పిన అనేక పరిశ్రమలు సంస్థలు రైల్వే, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికాం, విద్యుత్, చమురు, స్టీల్, విమాన రంగం, రక్షణ, ఇలా అనేక రంగాలు కారు చౌకగా ప్రవేటు పెట్టుబిదారులు అంబానీ, ఆదానిలకు కట్టబెట్టుతున్నారని విమర్శించారు. కార్మిక చట్టాలు మొత్తం మార్పు చేస్తున్నారని, కార్మికుల హక్కుల పరిరక్షణ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టం తేవాలని, సుప్రీంకోర్టు ఆదేశానుసారం కనీసవేతనం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గుగులోత్ కృష్ణ, ఎస్సీఎస్ఎన్ రాజు, కొంగర వెంకటేశ్వర్లు, అయ్యోరి శ్రీనివాస్, భావ్‌సింగ్, ఐతా శ్రీరాములు, ఇబ్రహీం, రామారావు, బండి వీరభద్రం, సమ్మయ్య, షబ్బీర్, వెంగళ రవి, వెంకటనర్సయ్య, జోగారావు, జీప శ్రీనివాస్, వసియుద్దీన్, నెహ్రూ, సర్వర్, సలీమ్, బాలు, ఖాదర్, సీతారాములు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ దినోత్సవ ప్రతిజ్ఞ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** జాతీయ సమైక్యతా దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) సందర్భంగా ఇల్లెందు పోలీసుల ఆధ్వర్యంలో

సోమవారం ఇల్లెందు పట్టణంలోని జగదాంబ సెంటర్లో జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లెందు డీఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, అదే స్ఫూర్తితో దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు అంకిత భావంతో కృషి చేయాలని, భారతీయులందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం అనంతరం బిన్న ప్రాంతాల వారిని విభిన్న సంస్కృతుల వారిని ఒక్కతాటిపై తెచ్చి వాటిని సమన్వయ పరచడంలో ఆయన పాత్ర కీలకమైందని అన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు, పోలీసు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఇల్లెందు సీఐ బానోత్ రాజు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. టేకులపల్లిలోని బోడు రోడ్డు సెంటర్లో జరిగిన జాతీయ సమైక్యతా దినోత్సవ ప్రతిజ్ఞలో టేకులపల్లి సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ భూక్య శ్రీనివాస్‌లు విద్యార్థులు, ఆటో డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేశారు.



# ఇల్లెందు వార్త

## సింగరేణిలో సమైక్యతా పరుగు నిర్వహణ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆజాది కా అమృత్ మహోత్సవ్ 86వ వారం కార్యక్రమంలో భాగంగా సోమవారం జాతీయ సమైక్యతా దినోత్సవం (సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి) సందర్భంగా ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా పరుగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని, అదే స్ఫూర్తితో దేశ భద్రత కోసం ప్రతి పౌరుడు అంకిత భావంతో కృషి చేయాలని, భారతీయులందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యం అనంతరం బిన్న ప్రాంతాల వారిని విభిన్న సంస్కృతుల వారిని ఒక్కతాటిపై తెచ్చి వాటిని సమన్వయ పరచడంలో ఆయన పాత్ర కీలకమైందని అన్నారు. అనంతరం ఉద్యోగులందరూ జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేసి సమైక్యతా పరుగులో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, ఎజీఎం ఇఅండ్ఎం ప్రభాకరరావు, ఏజీఎం ఐఈ గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఇతర విభాగాల అధిపతులు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గుర్తింపు సంఘం నిరసన



**ఇల్లెందు, ప్రభాతవార్త :** జేకే-5 ఓసీ ఎక్స్టెన్షన్ ప్రాజెక్టు బొగ్గు ప్రవేటీకరణకు వ్యతిరేకంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో సోమవారం నిరసన తెలిపారు. గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్ మాట్లాడుతూ ఇల్లెందు మనుగడకు కార్మికుల భద్రతకు ముప్పు వాటిల్లే బొగ్గు ప్రవేటీకరణను సింగరేణి యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. దశల వారి ఆద్యమ కార్యక్రమంలో భాగంగా రాజకీయ నాయకులను కూడా కలుపుకొని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయకత్వంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మికులు టీబీజీకేఎస్ పోరాటానికి మద్దతును ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కేవోసీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌విఎస్ఎన్ రాజు, రామకృష్ణ, జేకే ఓసీ పిట్ కార్యదర్శి సంజీవరావు, నాయకులు ప్రభాకర్, బొల, శంకర్‌రావు, సివిల్ డిప్ట్ బ్రాంచి కార్యదర్శి జేవీ అశోక్, హాస్పిటల్ పిటిప్ కార్యదర్శి జాఫర్, మహబూబ్, సెక్యూరిటీ పిట్ కార్యదర్శి సర్వన్, నగేశ్, లకావత్ శ్రీను, జీఎం ఆఫీస్ సెంట్రల్ నాయకులు దరియాసింగ్, యాదగిరి, మోయిండాబాష, మంగపతి, మధు పాల్గొన్నారు.

## సేవా సంస్థకు రూ.15 వేలు విరాళం

**ఇల్లెందు, ప్రభాతవార్త :** మదర్ థెరిసా సేవా సంస్థ ఖమ్మంకు ఇల్లెందు పట్టణంలోని కాకతీయ హైస్కూల్ విద్యార్థుల తరుపున సోమవారం సేకరించిన విరాళాన్ని అందజేశారు. విద్యార్థుల తరుపున 25 మంది విద్యార్థులతో వసూలు చేసిన రూ.15 వేలు, పాఠశాల ప్రిన్సిపాల్ దండు రాంచందర్ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా ట్రస్టుకు అందజేశారు.

# ముస్తాబౌతున్న 'మన బడులు'

## ప్రారంభోత్సవానికి సిద్ధమైన నాలుగు పాఠశాలలు

*అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:*

మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అన్ని హంగులతో ముస్తాబై నాలుగు పాఠశాలలు ఆయా ప్రాంత శాసనసభ్యుల చేతుల మీదుగా ప్రారంభింపచేసేందుకు సంసిద్ధమయ్యారు. వీటిలో అశ్వారావుపేట మండలంలోని ఊట్లపల్లి, బూర్గంపాడు మండలంలోని అంజనాపురం, కొత్తగూడెం మండలంలోని హనుమాన్ బస్తీ, ముల్కలపల్లి మండలంలోని వడ్డిరామవరం పాఠశాలల్లో 100శాతం పనులు పూర్తయ్యాయని అతి త్వరలోనే వీటి ప్రారంభోత్స వానికి సన్నాహాలు చేస్తున్నామని ఇంజనీరింగ్ విభాగ అధికారులు తెలుపుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొదటి దశలో 368



పాఠశాలలు ఎంపిక చేయగా వీటిలో 34 పనులకు ఆర్థిక అనుమతులు అందాయి. ఇప్పటికే మూడు దఫాలుగా నిధులు మంజూరి కావడంతో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా పాఠశాలల్లోని అవసరాలకు అనుగుణంగా డైనింగ్ హాల్, లైబ్రరీ, గ్రంధాలయం, మద్యాహ్నభోజన వంటషెడ్డు, ప్రహరీ నిర్మాణం, విద్యుదీకరణ వంటి మఖ్య మైన పనులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దను న్నారు. 16 పాఠశాలల్లో పనులు నిర్మాణ దశలో ఉండగా మరో 7 పాఠశాలల్లో ప్రారంభ దశలో ఉన్నాయి. పునాదిస్థాయిలో నాలుగు, బేస్‌మెంట్ లెవల్‌లో నాలుగు, రూఫ్



లెవల్‌లో ఒకటి ఉండగా పూర్తయినవి నాలుగు పాఠశాలలు అని అదికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎంపికైన పాఠశాలలో అత్యధికంగా ఇల్లందులో 30 పాఠశాలలు, టేకులపల్లి, దుమ్ముగూడెం, దమ్మపేట మండలాల్లో 27చొప్పున, అశ్వారావు పేట, చర్ల, పాల్వంచ మండలాల్లో 23చొప్పున ఎంపిక కాబడ్డాయి. వీలైనంత త్వరగా ఈ 34 పాఠశాలల్లో త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేసి ఈ విద్యా సంవత్స రంలోనే వాటిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేసేందుకు విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలియజేశారు.




## నాగులపల్లిలో నిలిచిన పోడు భూముల సర్వే



*దమ్మపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని నాగులపల్లి గ్రామ పంచాయతీలో పోడు రైతులు, అటవీ అధికారులు, పంచాయతీ సెక్రటరీ సమక్షంలో సోమవారం జరగా ల్సిన సర్వే ఆగిపోయిది. అదికారులు పోడు భూముల సర్వేకు వచ్చిన నేపథ్యంలో పోడు రైతులందరూ పోడు భూముల్లోకి వెళ్ళగా అధికారులు సర్వేకు నిరాకరించారు. మేము 2005కి ముందే పోడు కొట్టామని అందులో పలు రకాల పంటలు సాగు చేశామని, జీడి మామిడి మొక్కలు కూడా నాటామని చెబుతున్నారు. అధికారులు మీ కెందుకయ్యా మేం పట్టాలిస్తాంగా ఇచ్చే వరకూ రావద్దని పోడు రైతులను నమ్మభూని మోసం చేశారని పోడు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు ఇరువైపులా మాట్లాడి ఒక్క ఐదు రోజుల సమయం కోరారు. దీనికి అధికారులు సానుకూలంగా స్పందిస్తూ అక్కడ నుండి వెళ్ళిపోయారు. ఈకార్యక్రమంలో పోడు రైతులు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి సంకుపాక ధర్మ, బత్తుల సాయి, దొంగ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవార పూజలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

కార్తీమమాస తొలి సోమవార పర్వదిన పూజలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 4గంటల నుండే భక్తులు కార్తీక స్నానాలు ఆలచరించి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, కోనేటి బజార్‌లోని శివాలయం, విఘ్నేశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయం, శిరిడిసాయి బాబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. శివాలయంలో



స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, పలు ద్రవ్యాలతో అభిషేకాలను జరిపారు. అదే



విధంగా నాగులచవితి పురష్కరించుకొని పలువురు భక్తులు నాగేంద్రునికి పుట్టలో పాలు పోసి పూజలు చేసి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. కోనేటి బజార్‌లోని శివాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రానికి ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం తరువాత క్లిష్ట పరిస్థితులను పరిష్కరించిన ధీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, 550 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన వ్యక్తి పటేల్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో పోలీస్ కార్డన్ సర్చ్

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో సోమవారం తెల్లవారు జామున పోలీస్‌శాఖ ఆద్వర్యంలో కార్డన్ సర్చ్ కార్యక్రమం జరిపారు. పట్టణంలోని వడ్డెరబజారులో సిఐ బాలకృష్ణ నేతృత్వంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, సాయి కిషోర్ రెడ్డిల ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక సోదాలు చేశారు. గృహ సముదాయాల్లో వ్యక్తుల వివరాలు, వారి వద్ద గల వాహనాలు, ఆ వాహనాలకు సంబంధించిన కాగితాలు, నెంబర్ ప్లేట్‌లు లేని వాహనాలను తనిఖీలు చేశారు. అనంతరం సిఐ బాలకృష్ణ గ్రామస్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధాన ప్రాంతాల్లో సిసి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానిత వ్యక్తులు



కనిపిస్తే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా మాదక ద్రవ్యాలకు



దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఇందిరాగాంధీ వర్ధంతి



*అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఇందిర చిత్రపటానికి మండల అధ్యక్షుడు మొగళ్ళపు చెన్నకేశవరావు, టిపిసిసి నెంబర్ వగ్గెల పూజ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వద్యశాలలోని రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల భారతి, అనసూయ, సత్యవరపు తిరుమల, బాలయ్య, పాండురంగ, జేమ్స్, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజు కొనసాగుతున్న వంట కార్మికుల సమ్మె

## వంటావార్పు చేసిన వడ్డించిన టీచర్‌లు

*దమ్మపేట, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న దినసరి కార్మికులు తమను పర్మినెంట్ చేయాలని, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 3వ రోజుకు చేరుకుంది. ఈ నేపధ్యంలో కార్మికులు వంటలు చేయడానికి రాకపోవడంతో ఆశ్రమ వసతి గృహాల్లో విద్యార్థులకు టీచర్‌లు వంటావార్పు చేసి వడ్డించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలంలోని పెద్దగొల్లగూడెం ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులు సమ్మె నేపధ్యంలో రాకపోవడంతో దాదాపు 300ల మంది విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయురాలు



విజయలక్ష్మి ఆధ్వర్యంలో టీచర్‌లే కూరగాయాలు కోసి వంటలు చేసి మెనూ ప్రకారం వడ్డించి విద్యార్థుల ఆకలి తీర్చారు. అనంతరం విద్యార్థులకు తరగతులు నిర్వహించారు.

మద్దతు తెలిపిన ఉద్యోగ సంఘ నాయకులు:

దినసరి కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు సందర్శించి మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ళుగా పనిచేస్తున్న దినసరి కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామచందు, బాలకృష్ణ, యుటిఎఫ్ మండల నాయకుడు కె వీరాస్వామి, పోతురాజు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం: రాములు నాయక్

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన

_కారేపల్లి, అక్టోబర్, 31, ప్రభాతవార్త_

నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తున్నానని వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. సింగరేణి మండల





పరిధిలోని రేకులగూడెం పంచాయతీ చీమలవారి గూడెం, గేటుకారేపల్లి, కొత్తకమలాపురం, పాత కమలాపురలలో పలు సిసి రోడ్ల పనులకు శంకుస్తాపనలతో పాటు కారేపల్లిలో పూర్తయిన రహదారులను ప్రారంభించారు. గ్రామాలకు వచ్చిన ఎంఎల్ఏను గ్రామస్తులు, ప్రజలు మంగళహారతులు పూలతో ఘనంగా స్వాగతం పలికారు, కారేపల్లిలో బ్రిలియంట్ పాఠశాలకు వెళ్లే సిసి మార్గాన్ని ప్రారంభించారు. భరత్‌నగర్ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ సింగరేణి మండలంలో సిసి రోడ్ల నిర్మాణపనులకు సంబందించి రూ. 42 లక్షల నిదులతో చేపట్టిన పనులే అభివృద్ధిపై తనకున్న చిత్తశుద్దికి కారణమన్నారు. మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు అనేక పార్టీలు నేడు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలన్నారు ఏ పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మునుగోడులో తెరాసయే విజయం సాధిస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడూ ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే క్రమంలో ప్రజా ప్రతినిదులు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు.

**విద్యుత్ ఎఇపై ప్రజల ఆగ్రహం**

కమలాపురం పంచాయతీలో విద్యుత్‌శాఖ ఎఇ పనివిధానంపై స్థానిక ప్రజాప్రతినిదులు సోమవారం ఎంఎల్ఏ పర్యటనలో పలు ఆరోపణలు చేసారు. ఈ ప్రాంతంలో విద్యుత్ ఎఇ, సిబ్బంది విద్యుత్ స్తంబాలు వేయడంతో పాటు ఇతరపనులకు సంబందించి రైతుల వద్దనుండి పైకం తీసుకుంటున్నారని ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లారు నిబంధనలకు విరుద్దంగా ఎఇ వ్యవహరిస్తున్న తీరుపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఏను కోరారు దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడుతానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తోటకూరి రాంబాబు, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వైస్‌చైర్మన్ దారావత్ మంగీలాల్, మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్, ఎంపిటిసిల సంఘ అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, ఎంపిటిసిలు జడల వసంత, ఇమ్మడి రమాదేవి, సర్పర్‌చ్‌లు ఆదెర్ల స్రవంతి, మాలోతు కిషోర్, వట్టం ఉమారాణి, ఈసం అరుణ, గుగులోతు పద్మా మంగ్యానాయక్, బూక్యా కల్పన, కారేపల్లి



సంత ఆలయచైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, కో ఆప్షన్ సబ్యులు ఎండి హనీఫ్, నరేష్, సొసైటీ డైరక్టర్ అడ్డగోడ అయిలయ్య, మర్సకట్ల రోశయ్య, మాజీ ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, తోటకూరి పిచ్చయ్య, సాయిన్ని తిరుపతయ్య, గుడిపూడి నరసయ్య,ఇమ్మడి తిరుపతిరావు, అడపా పుల్లారావు, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, భూక్యా రాంకిషోర్‌నాయక్, ఎర్రబల్లి రఘు, బానోతు కోటి, షాదీఖానా చైర్మన్ షేక్ షఫీ, మైనార్టీ సెల్ అద్యక్షులు మజీదు పాషా, బిసి సంఘు నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు, రమేష్, నాగేంద్రబాబు, వీరన్న(చ క్రం), పంచాయతీ రాజ్ డిఇ వెంకటరెడ్డి, ఎఇ వాసు, ఎంపిడివో చంద్రశేఖర్, ఎంపివో రాజారావు, ఆర్ఐ నరసింహారావు, సిఐ ఆరీఫ్‌ఆలీఖాన్, ఎస్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో జోడో యాత్రకు మంచి స్పందన: రామ్మూర్తి నాయక్

_కారేపల్లి, అక్టోబర్, 31, ప్రభాతవార్త_

కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో తెరాస ప్రబుత్వం నిర్వహిస్తున్న అరాచక పాలనకు ప్రజలు త్వరలోనే చరమగీతం పాడతారని వైరా నియోజకవర్గ కాంగ్రెస్‌నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక అన్నారు. కారేపల్లిలోని పగడాల మంజుల నివాసంలో భద్రునాయక్ అధ్యక్షతన సోమవారం జోడో యాత్రకు సంబందించి జనసమీకరణపై ప్రత్యేకసమావేశం తోపాటు జోడో యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు నేడు దేశంలో ఆర్దిక వ్యవస్త చిన్నాభిన్నం అయిందని రాజ్యాంగ సమస్యలను



గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల నేతలపై ఆరోపణలు చేసు న్నారన్నారు. ఈడి, సిబిఐ వంటి సంస్తలను నిర్వీర్యం చేస్తే కేంద్రంలో మోడి పాలన సాగుతుందన్నారు. తెలంగాణలో తెరాస కుటుంబపాలన కొనసాగిస్తూ దనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు హైదరాబాద్‌లో జరుగుతున్న జోడోయాత్రలోపాల్గొనేందుకు వైరా నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో ప్రజలను తరలిస్తున్నట్లు చెప్పారు. మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరి నాయకత్వంలో బాలానగర్, మాదాపూర్‌లో జరిగే యాత్రలో వైరా కాంగ్రెస్‌కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో సురేందర్ మణియార్, వాంకుడోతు గోపాల , పోలగాని శ్రీనివాస్, గడ్డం వెంకటేశ్వర్లు, ఈసం వెంకటేశ్వర్లు, గమిడి నరసింహారావు, రాములు, ఆవుల వెంకటేశ్వర్లు, రవి, గుగులోతు రవీందర్ పాల్గొన్నారు.

# గన్నవరంలో జాతీయ ఏక్తా దివస్

_వైరారూరల్,అక్టోబర్31,ప్రభాతవార్త:_

భారత ప్రధమ హోం శాఖామంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకోవాలని భారత ప్రభుత్వం 2014వ సంవత్సరంలో ప్రకటించిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం పాఠశాలలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కె.సైదయ్య తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ గన్నవరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాల్గొని భారతీయుల అందరి హృదయంలో ఆదర్శమూర్తిగా నిలిచిన వ్యకినత సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఎంతటి విపత్తు వచ్చినా మనోధైర్యంతో ముందుకు సాగి ఆ సమస్యను పరిష్కరించే వ్యక్తి అని, ఏక్ భారత్ -శ్రేష్ఠ భారత్ కోసం తన ప్రతి క్షణాన్ని అంకితం చేసిన జాతీయ నాయకుడు సర్దార్ పటేల్ అని, ఇంత గొప్ప విజయాలు సాధించడానికి గొప్ప ఆయుధం ధైర్యం అని, అందుకే ఈయనను ఉక్కు మనిషి అని పిలుస్తారని తెలిపారు. ధైర్యంగా ముందుకు వెళుతుంటే ఎంతటి



కష్టమైన పని అయినా మనకు తలవంచుతుంది అని పటేల్ జీవితం మనకు నేర్పుతుందని తెలిపారు. జాతీయ ఏక్తా దివస్ ర్యాలీ నిర్వహించి తర్వాత పాఠశాల ప్రార్ధన సమయంలో విద్యార్థుల చేత ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యోహాన్, భవాని, నాగమోహిని, సూర్యనారాయణ, రామకృష్ణ స్వామి, నర్సింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేరీమాత విగ్రహానికి ప్రత్యేక ప్రార్ధనలు

_వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:_

వైరా 1వ వార్డులో మేరీమాత విగ్రహానికి ప్రత్యేక ప్రార్ధనలు జరిపి ఊరేగింపు నిర్వహించారు. గత 30 రోజుల నుండి ప్రతి ఇంటికి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి యేసుక్రీస్తు శిలువ మార్గాన్ని ప్రతిఒక్కరూ ఆచరించాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు, భక్తులు పాల్గొన్నారు.






## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి



_కారేపల్లి, అక్టోబర్, 31, ప్రభాతవార్త_

వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర చట్టం తీసుకరావాలని వ్యకాస రాష్ట్ర కమిటి సబ్యులు కొండబోయిన నాగేశ్వరరావు అన్నారు. డిసెంబర్ 5,6,7 తేదీలలో జరిగే మహాసభలకు సోమవారం ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మికులు గుర్తింపుకు నోచుకోవడంలేదన్నారు పేదలకు ఉచిత వైద యంతో పాటు నిత్యావసర వస్తువుల సరఫరా పోడు హక్కు పత్రాల వంటి సమస్యలపై సభలలో తీర్మానాలు , ప్రణాళికలు రూపొందించనున్నట్లు చెప్పారు. అనంతరం మహాసభ పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కె నరేంద్ర, తలారి దేవప్రకాష్, ముక్కా సీతారాములు, నందా, లాలయ్య, శ్రీరాములు, అప్పారావు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పాటించరా..?

### -ఎందుకు నామినేటెడ్ పదవులు..?

### -ఆవేదన వ్యక్తం చేసిన రైతుబంధు కన్వీనర్

_కారేపల్లి, అక్టోబర్, 31, ప్రభాతవార్త_



వివిద అబివృద్ది కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు జరుగుతున్న క్రమంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల మండల రైతుబంధు కన్వీనర్ గుగులోతు శ్రీనునాయక్ ఆవేదన వ్యక్తం చేసారు కమలాపురం పంచాయతీలో వైరా ఎంఎల్ఏ రాములునాయక్ పలు అభివృధి పనులకు శంకుస్తాపన, ప్రారంబోత్సవాలు నిర్వహించారు. ఈ క్రమంలో కమలాపురం పంచాయతీలో రహదారి పనుల ప్రారంభోత్స వాల శిలాఫలకాల్లో రైతుబంధు కన్వీనర్ శ్రీనునాయక్ పేరు లేకపోవడంతో పంచాయతీ రాజ్ శాఖ డిఇ, రైతుబంధు కన్వీనర్ల మద్య వాదోపవాదాలు జరిగాయి. ప్రోటోకాల విషయంలో అధికారులు ప్రవర్తిస్తున్న తీరు విచారకరమని కన్వీనర్ అన్నారు ఉమ్మడి పంచాయతీ సర్పంచ్‌గా పని చేసానని. రైతు సమన్వయ సమితికి ప్రోటోకాల్ విషయంలో డిఇ తీరు సరిగా లేదన్నారు అలంకారప్రాయమైన పదవులతో అవమానకరంగా ఉందన్నారు

## అంజనికి ఘనంగా వీడ్కోలు

_వైరా,అక్టోబర్31,ప్రభాతవార్త:_



గండగలపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మల్లెం అంజని వాలంటరీ రిటైర్మెంట్ సందర్భంగా ఆమెకు గండగలపాడు గ్రామస్థులు, పిఆర్టిఇయు యూనియన్ జిల్లా మండల బాధ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు. జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, స్థానిక కౌన్సిలర్ కర్నాటి నందిని మాట్లాడుతూ ఆరోగ్య కారణాల రీత్యా అంజని వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవడాన్ని బాధాకరమైన విషయం అని, కాని ఆమె గత 30 సంవత్సరాలు పైగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత ప్రమాణాలతో విద్యాబుద్ధులు నేర్పడమే కాకుండా సామాజిక విలువలను, విద్యార్థుల గుణగుణాలను మంచిగా తీర్చిదిద్దడానికి కృషి చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మోత్కూరు మధు, మండల అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు, రాష్ట్ర బాధ్యులు డి.సత్యనారాయణ, విజయమృత్‌కుమార్, జాన్, సూర్యం, స్కూల్ స్టాఫ్ సుశీల, రవికుమార్, రాజ్యలక్ష్మి, ప్రశాంతి, ఎస్ఎంసి చైర్మన్ పూర్ణకంటి బుచ్చిబాబు, బాబు గ్రామస్థులు మల్లెంపాటి రామారావు, మచ్చా మణి, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, గుమ్మా నర్సింహారావు, కామినేని రవి, ఇమ్మడి సుధీర్, మల్లెల మహేష్, కిన్నెర మోతి, బొడ్డు నారాయణ, పాపగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐటియూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*కల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

ఏఐటియూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను సోమవారం కల్లూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్మిక సంఘాలు, విఓఏలు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీలు, టైలర్లు, చేతి వృత్తుల వార్ల ఆధ్వర్యంలో ఏఐటియూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళా ఫోరం జిల్లా నాయకురాలు సీతామహాలక్ష్మి మాట్లాడుతూ కార్మిక, కర్షక ఐక్యతకు ఏఐటియూసీ ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ఏఐటియూసీ పోరాటాల ద్వారా హక్కులను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐటియూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు, మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్‌రావు, కార్మిక సంఘ



నాయకులు వెంకట నారాయణ, హరీష్, విఓఏల సంఘం నాయకులు శ్రీదేవి, వేము నాగమణి, సునీత, నాగలక్ష్మి, ఫాతిమా, రమాదేవి, మధ్యాహ్న భోజన సంఘం నాయకులు పాగా సత్యవతి, అప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మాంసం వ్యర్థాలను ఊరికి దూరంగా పడేయాలి

*కల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

రూరల్ సీఐ హనోక్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో, మండల పరిధిలోని ముచ్చవరం, చెన్నూరు, చిన్నకోరుకొండి, పేరువంచ, పెద్దకోరుకొండి, బత్తులపల్లి తదితర గ్రామాల్లో ఉన్న చికెన్, మటన్, ఫిస్ దుకాణదారులకు మాంసం వ్యర్థాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మాంసపు వ్యర్థాల పట్ల అనార్థాలు వస్తాయని, దీంతో కాలుష్యం పెరిగి ప్రజలు రోగాల బారిన పడతారని అన్నారు. వ్యర్థాలను ఊరికి దూరంగా వేయాలని సూచించారు. మాంసపు దుకాణాల యజమానులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేకపోతే



చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎస్సై బి. కొండలరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలి

*కామేపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:*

మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరాగాంధీ 38వ, వర్ధంతి వేడుకలను కామేపల్లిలో ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి పార్టీ శ్రేణులతో కలసి ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ....మొట్ట మొదటి మహిళగా ఈ దేశానికి ప్రధాని మంత్రిగా ఎంతో ధైర్య సాహసాలతో పాలన చేసి దేశం కోసం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు



తీసుకొని ఉక్కు మహిళగా పేరుగడించారని అన్నారు. గరీబ్ హటావో పిలుపుతో పేద ప్రజలకు అనేక సంక్షేమాలు కార్యక్రమాలు చేసి, గిరిజన రిజర్వేషన్ కల్పించి అట్టడుగు వర్గాల వారికి చేయూతనిచ్చారని అన్నారు. బ్యాంకుల జాతీయకరణ, 20సూత్రాల పథకం, రాజభరణాల రద్దు, వంటి అనేక నిర్ణయాలు తీసుకొని దేశ ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి చివరకు దేశ ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయురాలని, వారి ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ వేడుకలలో ఆర్యేపురం ఉప సర్పంచ్ అజ్మీర లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలునాయక్, నల్లమోతు వెంకటనర్సయ్య, కొర్ర రాములు, తంగేళ్ళపల్లి తిరుపతయ్య, దీవెల రంగయ్య, చామంతుల విశ్వనాథం, తాళ్ళగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పుచ్చకాయల అప్పారావు, ఆర్యేపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గండు సాగర్, మాలోతు ప్రేమ్‌కుమార్, సీతారాములు పాల్గొన్నారు.

## గోదావరి ముంపు బాధితులకు పరిహారం చెల్లించాలని వినతి

*అశ్వాపురం, అక్టోబర్31, ప్రభాతవార్త.*

జులై నెలలో గోదావరి వరదలకు ఇండ్లు నీటమునిగిన గ్రామాల బాధితులకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన 10వేల రూపాయల పరిహారం తక్షణమే అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మల్లెలమడుగు సర్పంచ్, ఉపసర్పంచ్ కోడి కృష్ణవేణి, చావా వీరరాఘవులు ఆధ్వర్యంలో తహశీల్దార్ వి సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నెలలు దాటినా నేటివరకు పరిహారం అందలేదని వాపోయారు. స్పందించిన తహశీల్దార్ ఉన్నతాధికారుతో మాట్లాడి పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో వార్డుసభ్యుడు రెడ్డిరాజుల శ్రీకాంత్, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి దండి రాములు, బొడ్డు రాములు, ముంపు బాధితులు సురకంటి నరేష్‌రెడ్డి, ఆవుల విజయలక్ష్మి, రేసు కళావతి, సురకంటి సంధ్య, కమటం సైదమ్మ, పెండ్యాల లావణ్య, ఉమ, స్పందన, పాణెం జ్యోతి, రాజేశ్వరి, మాధవి, అరుణ. సునీత తదితరులున్నారు.

## క్వింటా బియ్యం అందజేత



*అశ్వాపురం, అక్టోబర్31, ప్రభాతవార్త.*

అమ్మగారిపల్లి పంచాయితీలోని పాములపల్లి బట్టీలగుంపులో ఇటీవల వీరప్ప పద్మ గుండెపోటుతో మృతిచెందింది. మృతురాలు నిరుపేద కుటుంబానికి చెందినది కావడంతో, ఆమె బంధువులు సోమవారం దానధర్మ ట్రస్ట్ నిర్వాహకులు గంట రాధాకృష్ణను ఆశ్రయించగా, స్పందించిన ఆయన వారికి క్వింటా బియ్యం అందజేశారు. ట్రస్ట్‌ను ఆశ్రయించిన వారిలో బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారయణ, గ్రామపెద్ద శ్రీను, ఆశావర్కర్ రమాదేవి వున్నారు.

## మండలంలో ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*కరకగూడెం, ప్రభాతవార్త:*



కరకగూడెంలో సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ సోమవారం ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు గాంధీ సూత్రాలను అనుసరించి సామాన్యులకు అర్థమయ్యే రీతిలో పేద ప్రజల కోసం 20 సూత్రాల పథకం రూపొందించి వెట్టిచాకిరీ చట్టవిరుద్ధమని ప్రకటించిందని, గరీబీ హటావ్ అనే నినాధం దేశంలో పేదరిక నిర్మూలన కోసం దీర్ఘకాలిక పథకాలు ప్రవేశ పెట్టి రోటి, కపడ, మకాన్ అందించి పేదల గుండెల్లో నిలిచి దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మహోన్నత నాయకురాలు, తొలి మహిళ ప్రధాని ఇందిరాగాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు...

## పోడు నరికితే ప్రభుత్వ పథకాలు రద్దు -ఎఫ్ఆర్ఓ తేజస్వి



*పినపాక ప్రభాతవార్త:*

అక్రమంగా అటవీ పోడు భూములు నరికినట్లయితే ప్రభుత్వ పథకాలు రద్దు అవుతాయని ఏడూళ్ళ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారిని తేజస్వి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ తేజస్వి మాట్లాడుతూ.. మండల పరిధిలోని జానంపేట రిజర్వ్ ఫారెస్ట్ కంపార్ట్మెంట్ నెంబర్ 30లో నలుగురు వ్యక్తులు అక్రమంగా పోడు నరకగా విచారించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని రిమాండ్ చేశారని అన్నారు. ఇట్టి విషయమై ఆ నలుగురు వ్యక్తులుపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటూ వారికి సంబంధించిన ప్రభుత్వ పథకాలను రద్దు పరచటానికి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి ఆదేశించినట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా అడవిని నరికి పోడు చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేయడమే కాకుండా వారికి సంబంధించిన ప్రభుత్వ పథకాలు రేషన్ కార్డు ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.




## వియం. బంజర్‌లో జాతీయ సమగ్రతా దినోత్సవం



*పెనుబల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

జాతీయ సమగ్రతా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని వీయం. బంజర్ జడ్పీఎస్ఎస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు సోమవారం ప్రధాన రహదారిపై భారీ ర్యాలి నిర్వహించారు. భారతదేశ సమగ్రత, సమైఖ్యత వర్థిల్లాలి.. భారత ప్రజాస్వామ్యం, లౌకిక వాదం, సమానత్వం వర్థిల్లాలి.. శాస్త్రీయ దృక్థం వర్థిల్లాలి.. అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ప్రధానోపాధ్యాయులు బి. నరసింహారావు మాట్లాడుతూ మన దేశంలో విభిన్న మతాలు, కులలు, భాషలు, సంస్కృతులు ఉన్నా ప్రజలంతా ఐక్యంగా మేమంతా భారతీయులం అనే స్ఫూర్తితో సహజీవనం చేస్తున్నారన్నారు. కెఎస్ఎస్ఆర్. రాజు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో ఉపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు, వి.వి. రామారావు, వి. సోమ్లానాయక్, వై. శ్రీనివాస్, రవికుమార్, సిహెచ్. వెంకటేశ్వర్లు, మున్నీరున్నీసాబేగం, కృష్ణ నాయక్, హరిప్రసాద్, వి. వెంకయ్య, రమేష్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో మాజీ ఎంపి పొంగులేటి పర్యటన

*పెనుబల్లి, అక్టోబర్ 31, ప్రభాతవార్త*



మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవార మండలంలో పర్యటించారు. బాధిత, మృతుల కుటుంబాలను పరామర్శించారు. టేకులపల్లిలో మృతిచెందిన దుంపా శ్రీరాములు, గంగదేవిపాడులో మృతిచెందిన ఈడా సాంబశివరావు కుటుంబాలను పరామర్శించారు. వారి చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. బయ్యన్నగూడెం గ్రామపంచాయితీ పరిధిలోని నాయకులు కాసిన్ని లక్ష్మణరావు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పొంగులేటి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, తుళ్ళూరి బ్రహ్మయ్య, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల టీఎన్జీఓస్ ఉద్యోగ సంఘాల నిరసన



*కల్లూరు, అక్టోబర్ 31, ప్రభాతవార్త*

బిజేపి రాష్ట్ర నాయకులు బండి సంజయ్ ఉద్యోగ సంఘాలకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ, టీఎన్జీఓస్ కల్లూరు యూనిట్ కేంద్ర సంఘం పిలుపు మేరకు ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ అధ్యక్షులు అబ్జల్ అసేన్, సాగర్ ఆదేశాల మేరకు సోమవారం కల్లూరులో టీఎన్జీఓస్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బండి సంజయ్ ఉద్యోగులకు క్షమాపణ చెప్పకుంటే రాష్ట్ర నాయకులు తీసుకునే ఏ నిర్ణయానికైనా మా ఉద్యోగులు కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు యూనిట్ అధ్యక్షులు ఎండి. ఫజుద్దీన్, కార్యదర్శి సవర్జన్నాల్, జిల్లా ట్రెజరర్ భాగం పవన్‌కుమార్, యూనిట్ బాధ్యులు ఇరిగేషన్ ఫారం జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ, కార్యవర్గ సభ్యులు గరికపాటి రవితేజ, ఎం. మల్లిఖార్జున తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు జాతీయ సమైక్యతా స్ఫూర్తిని చాటాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు జాతీయ సమైఖ్యత స్ఫూర్తిని చాటి చెప్పాలని నేలకొండపల్లి ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పిలుపు నిచ్చారు. భారతదేశం తొలి ఉపప్రధాని తొలి హోమ్‌శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా సోమవారం నేలకొండపలి ్ల లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ విభాగం, చరిత్ర, రాజనీతి విభాగాల ఆధ్వర్యంలో



స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటంకు స్దానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, కళాశాల విదా ్యర్థులతో ఆమె జాతీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించడమే కాక సమైఖ్యతా స్ఫూర్తిని చాటుతూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన ్సపాల్ ఎన్.మాధవరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ఎం రఫీ, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ వెంకట్రాజం, అధ్యాపకులు మాధవి, కోటమ్మ, బి.నాగేశ్వరరావు, జానకిరామారావు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కందాళ చొరవతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి

**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
నేలకొండపల్లి-ముజ్జుగూడెం గ్రామాల మద్య గల రోడ్డు గుంతలు పడి ప్రయాణీకుల రాకపోక లకు తీవ్ర ఇబ్బందికరంగా ఉండటంతో స్పందిం చిన శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి చొరవతో రోడ్డు నిర్మాణ పనులను యుద్ద ప్రాతిప ధికన పూర్తి చేయించారు. ఇటీవల ముజ్జుగూడెం గ్రామ పర్యటనకు వచ్చిన కందాళ ఉపేం



దరరెడ్డికి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు, ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య నేలకొండపలి ్ల నుంచి ముజ్జుగూడెం, అనాసాగరం గ్రామాలకు వెళ్ళే ఇక్కడి రోడ్డు అధ్వాన్నంగా మారిన పరిస్దితిని వివరించి చెప్పారు. స్పందిం చిన ఉపేందరరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అప్పటికప్పుడు సుమారు 2.50 కిలోమీటర్‌ల రోడ్డు నిర్మాణ పనులకు రూ.73లక్షలు నిధులు మంజూర్ చేయించారు. ఈ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు సత్వరమే పూర్తి అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయించిన కందాళ ఉపేందరరెడ్డికి సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, ముజ్జుగూడెం, అనాసాగరం గ్రామాల రైతులు

# మండలంలో పనిచేస్తున్న విలేకరులపై నిఘా కన్ను



**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**
మండలంలో పనిచేస్తున్న కొంతమంది విలేకరులు అక్రమాలకు పాల్పడుతూ ప్రధాన పత్రికలో పనిచేస్తున్న విలేకరులకు తలవంపులు తీసుకొస్తున్నారని ఉన్నత అదికారులకు ఫిర్యాదు చేయగా వారు కొంతమంది విలేకరులపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇటీవల సుబ్లేడ్ గ్రామంలో వ్యాపారులు అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సుబ్లేడ్ గ్రామంలో వ్యాపారులు ఓ ఇంట్లో నిల్వఉంచిన సుమారు 10క్వింటాల రేషన్ బియ్యాన్ని అదే గ్రామానికి చెందిన ఓ యూట్యూబ్ ఛానల్ విలేకరి పత్రికా ముసుగులో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని అమ్మినట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఒక విలేకరి అనేవాడు ప్రభుత్వానికి అధికారులకు ప్రజలకువారధిగా ఉండాలి... గని అక్రమాలకు పాల్పడు తూ. ఎంతో కాలంగా పనిచేస్తున్న విలేకరు లకు మచ్చ తెస్తున్నారు. దీనిపై ఉన్నత పోలీసు అధికారుల సూచన మేరకు విలేకరులపై నిఘా ఉన్నట్లు సమాచారం. ఇటీవల విలేకరులు పిండిప్రోలు పెట్రోల్ బంకులో డబ్బులు వసూలు చేసి డబ్బులు ఇచ్చినవారే వీడియోలు తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసి అడ్డంగా దొరికారు. దీనిపై పెట్రోల్ బంక్ నిర్వాహకుడు వారిపై ఫిర్యాదు చేయగా స్దానిక ఎస్సై వరాల శ్రీని వాస్ కేసు నమోదు కాగా వారిపై నిఘా వర్గాలు వారి కదలి కలపై దృష్టి సా రి ం చి న ట్ల న మా చా ర ం పూరినత వివరాలు తెలియాల్సి ఉంది.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



**పినపాక ప్రభాతవార్త:**
ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ ఆ సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. జాతీయ సమైక్యత దినోత్సవన్ని అక్టోబర్ 31న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. భారతదేశ స్వతంత్ర ఉద్యమంలోను దేశ సమగ్రత కొరకు పటేల్ ఎంతో కృషి చేశారని పటేల్ సైన్యం ఏర్పాటు చేసి ఎన్నో స్వాతంత్ర్య ఉద్యమాలలో పోరాడారని అందుకుగాను ఆయనను భారతీయులు ఉక్కుమనిషిగా కీర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరావు, ఎంపీటిసి చింతపంటి సత్యం, ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత వర్గాలకే దళిత బంధు

**ఆళ్ళపల్లి ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నత కొరకు దళిత బంధు ప్రకటించడం హర్షనీయమని, నిరుపేద దళిత కుటుంబాలకు దలిచారని, కానీ దళిత బంధు ఉన్నత సంపన్నులకే వర్తిస్తుందని వైయస్ఆర్ సీపి ఆళ్లపల్లి మండల కన్వీనర్ కరకపల్లి సుధాకర్ ఆరోపించారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. దళిత బంధు ఎంపికలో న్యాయం జరగడం లేదని నిరుపేద దళిత కుటుంబాలకు దళిత బంధు దరి చేరడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వెంట తిరిగిన వారికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నా రని ఇది ఎంతవరకు సమంజసం అని ఎద్దేవ చేశారు. సమాజంలో ఆర్థికంగా బలపడిన కుటుంబాలకు దళిత బందులో తొలి ప్రాధాన్యత ఇవ్వడం, నిరుపేద దళిత కుటుంబాలను పక్కనపెట్టడం వెనుక ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలలో రాజకీయ నాయకుల జోక్యం లేకుండా దళిత బంధు ఎంపిక అధికారులకు కేటాయించారని అయిన కూడా దళిత బంధు విషయంలో టిఆర్ఎస్ పార్టీల నాయకుల హవా నడుస్తుందని వారన్నారు. జిల్లా కలెక్టర్ చొరవతో నిరుపేద దళితులను గుర్తించి దళిత బంధు నిరుపేద చెంతకు చేరేలా చేయాలని దళిత కుటుంబాలు కోరుతున్నాయని వారన్నారు. ప్రభుత్వం నిరుపేద దళితులను గుర్తించి దళిత బంధు ఇవ్వమంటే నాయకులు మాత్రం తమ వెంట తిరిగే వాళ్ళకే దళిత బంధు ఇస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా మండలంలో దళిత నిరుపేద కుటుంబాలను గుర్తించి దళిత బంధు అందించేలా విధంగా చూడాలని డిమాండ్ చేశారు. లేనియెడల నిరుపేద దళిత కుటుంబాలతో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.

## ఆర్‌టివో కార్యాలయంలో జాతీయ సమైఖ్యత దినోత్సవం

**భద్రాచలం, ప్రభాతవార్త :**
పట్టణంలోని కూనవరం రోడ్డు గల రవాణా శాఖ కార్యాలయం (ఆర్‌టివో)లో ఘనంగా జాతీయ సమైఖ్యత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ తోట తిరుపతి మాట్లాడుతూ .. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశపు ఉక్కు మనిషి అని, భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించిన సామాజిక నాయకుడని, స్వాతంత్ర్య భారతదేశ సమగ్రతకు, సమైఖ్యతకు మార్గనిర్దేశ్యం చేసిన మహనీయుడని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉషా,యాకూబ్‌పాషా, ఆర్‌టీవో సిబ్బంది పాల్గొన్నారు.




## భారత్ జోడో యాత్రకు తరలిన కాంగ్రేస్ శ్రేణులు



**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
్టదేశ సమైఖ్యత, సమగ్రత కోసం ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో పాల్గొనేందుకు సోమవారం నేలకొండపల్లి నుంచి కాంగ్రేస్, యువజన కాంగ్రేస్ శ్రేణులు భారీ సంఖ్యలో వాహనాలలో హైదరాబాద్‌కు తరలి వెళ్ళారు. పిఎస్సార్ సెంటర్ నుంచి అధిక సంఖ్యలో వాహనాలలో బయలుదేరి వెళ్ళారు. సర్పంచ్ రాయపూడి నవీన్ జండా ఊపి ప్రారంభించారు. భారత్ జోడో పాదయాత్రకు వెళ్ళిన వారిలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నేలకొండపల్లి, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, రేగూరి వాసవి, మండల కాంగ్రేస్ నాయకులు జెర్రిపోతుల సత్యనారా యణ, దోసపాటి చంద్రశేఖర్, సూరేపలి ్ల రవి, కట్టెకోల నాగేశ్వరరావు, యడవల్లి నాగరాజు, పగిడికత్తుల సుదర్శన్, యాతాకుల శ్రీనాధ , విజయ్, పగిడిమర్రి అజయ్, ధనావత్ సంతోష్ , వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యతా దినోత్సవం ర్యాలీ

**నేలకొండపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త:**




భారతదేశం తొలి ఉపప్రధాని, హోమ్‌శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు, వాలంటీర్‌లు, జాతీయ సమైఖ్యతా దినోత్సవం ర్యాలీని విజయవంతంగా నిర్వహించారు. కళాశాల నందు సర్దార్ వల్లబాయ్ పటేల్ చిత్రపటంకు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ వై.సత్యనారాయణరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో అందరం కల్సి ఉందాం, అభివృద్దిని సాధిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గురవయ్య, భరత్, రమాదేవి, సూర్యప్రకాష్, ప్రమోద్, భాస ్కర్, శివ, రవి, బాలకృష్ణ, అరుణ, నాగశ్రీ, కళ్యాణి, తిలక్, లక్ష్మయ్య, హేన, పాషా, వెంకటనారాయణ, రాఘవమ్మ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ విత్తనాలతో పంటలు అధిక దిగుబడి

**తిరుమలాయపాలెం,అక్టోబర్ 31 ప్రభాతవార్త:**
రాశీ కంపెనీ విత్తనాలతో పంటలు అధిక దిగుబడి సాధిస్తాయని కంపెనీ జిల్లా మేనేజర్ రమణకుమార్ అన్నారు. రాశీ ఆర్‌సిహెచ్ 797 పత్తి విత్తనాల ద్వారా పం అన్ని విత్తనాల కంటే ముందు పూత, కాపు దశకు వస్తుందని అని అన్నారు. మండల పరిధిలోని తిమ్మక్కపేట గ్రామంలో వాలూరి రాము అనే రైతు రెండు ఎకరాల్లో రాశీ కంపెనీ ఆర్‌సిహెచ్ 797 రకాన్ని పత్తి పంటను సాగు చేయగా అది అధిక దిగుబడి సాధించి చీడపీడలను ఎదుర్కొని అధిక వర్షాలను సైతం తట్టుకొని అధిక దిగుబడి సాధించిందని అన్నారు. రైతులు మేలు రకం విత్తనాలను ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి తగ్గుతుదని అన్ని అన్నారు. తిమ్మక్కపేట చుట్టు పక్కల ప్రాంతాల రైతులు పాల్గొని పత్తి పంటను పరిశీలించి రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జిల్లా మేనేజర్ రమణకుమార్,డిస్ట్రిబ్యూటర్ నల్లజల్లా సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధులు రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలి



**కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

**కొత్తగూడెం, అక్టోబర్ 31 – ప్రభాతవార్త:**
అదనపు అంగన్‌వాడీకేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు., సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖలో అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల ధరఖాస్తులు స్వీకరించారు., నూతన అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని చింతోని చెలక పంచాయతీ సర్పంచ్ చేసిన ఫిర్యాదును పరిశీలించిన కలెక్టర్ ప్రతిపాదనలు అందజేయాలని సంక్షేమాధికారిణి ఆదేశించారు. నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రజావాణిలో చేసిన ధరఖాస్తులందరి జాబితా ఆధారంగా జాబ్‌మేళా నిర్వహణకు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఉపాధి కల్పన అధికారికి సూచించారు. ప్రజావాణి సమస్యను పరిష్కరించాలని ప్రజలు అందజేసిన విజ్ఞప్తులను ఆయన పరిశీలించి అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మదుసూదన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీడబ్ల్యూవో వరలక్ష్మి, ఉపాధి కల్పన అధికారి విజేత పాల్గొన్నారు.

## సోందు అధికారుల మన్ననలు పొందారు

సోందు తన సుధీర్ఘ సేవాకాలంలో ఎందరో అధికారుల మన్ననలు పొందారని కలెక్టర్ అనుదీప్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యాలయ సబార్డినేట్ విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్‌కే సోందును ఆయన సన్మానించారు. ఆయన సేవలు ఆదర్శమని అన్నారు. తన పనితనంతో సోందు అధికారుల మన్ననలు పొందారని, ఏ నాడూ తన విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించలేదన్నారు. పదవీ విరమణ అనంతరం అతని జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, కలెక్టరేట్ ఏవోలు అనంత రామకృష్ణ, శారద, శర్మ, రాజేంద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.



## లంపిస్కిన్ వ్యాధి నుంచి పశుసంపదను కాపాడాలి : కలెక్టర్

లంపిస్కిన్ వ్యాది నుంచి పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పశువులకు సంక్రమిస్తున్న లంపి స్కిన్ వ్యాధి సంరక్షణ చర్యలకు సంబంధించిన అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశుసంవర్ధకశాఖ రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## టెండర్లు దక్కించుకున్న ప్రకారం నిత్యావసరాలు సరఫరా చేయాలి : కలెక్టర్

టెండర్లు దక్కించుకున్న ప్రకారం నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ఆర్సీవోలు, జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, కాంట్రాక్టర్లతో వసతి గృహాలకు నిత్యావసర వస్తువులు సరఫరా, విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించే అంశాలపై సమావేశం నిర్వహజంచారు. ప్రతీ హాస్టల్‌లో తప్పనిసరిగా ప్రతీ రోజు విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలపై మెనూ అమలు చేయాలని ఆదేశించారు. మెనూ అమలుచేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్సీవోలు, జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు

**ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలి**
**ఈ నెలలోనే కొండాపురం మైన్‌లో పనులు ప్రారంభించేలా చర్యలు**
**మణుగూరు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్31:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 10,16000 లక్షల టన్నులకు గాను 12,06662 లక్షల టన్నులు సాధించామని, ఏరియాలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితో సాధ్యమైనంత వరకు రక్షణతో కూడిన ఉత్పత్తి పైనే ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఏరియాను నెంబర్ వన్‌గా నిలబెట్టేందుకు అందరి ఆశీస్సులు ఉండాలన్నారు. కొండాపురం భూగర్భగనిలో పనులు ప్రారంభించేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నామని ఈ నెల ఆఖరులోపు పనులు ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల ఓబీ, బొగ్గు ఉత్పత్తిలో కొంత వెనుకబడినప్పటికీ అక్టోబర్ మాసంలో 119 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అందరూ పని చేయాలన్నారు. గడిచిన మాసంలో రైల్వే ద్వారా 67,8962 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా 474336 లక్షల టన్నులు, రోప్ వే ద్వారా 63921 వేల టన్నులు మొత్తం 1217219 లక్షల టన్నుల బొగ్గు రవాణ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం జి.నాగేశ్వర్‌రావు, ఏరియా ఇంజనీయర్ ఫిజిరాల్డ్, పీకే ఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, డీజీఎంలు కె.వెంకట్రావ్, ఎస్.రమేష్, నర్సి రెడ్డి, డీవైసీఎంవో డాక్టర్ మేరీ కుమారి, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, డీవైఎస్ఈ రాజేంద్రప్రసాద్, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, సెక్యూరిటీ అఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దిన్, ఎస్టేట్ అధికారి జి.రాజులు పాల్గొన్నారు.

## అర్జీదారులకు సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**-ఐటిడిప పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

వివిధ స్వయం ఉపాధి పథకాలతో జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఐటిడిప గిరిజన దర్బార్‌కు అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజన కుటుంబాలకు అర్హులైన వారికి తప్పనిసరిగా ఐటీడీప సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఐటీడీప ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటిడిప సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన గరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈయన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత తొందరగా అర్హులైన దరఖాస్తుదారులకు పథకాలు అందేలా చూడాలని అన్నారు. గిరిజన దర్బార్‌లో అర్జీలు ఎక్కువ శాతం పోడు భూములకు సంబంధించినవి వచ్చాయని కానీ సంబంధిత అర్జీదారులు మీ మండలం పరిధిలోని ఎపంఈడీవో, తహాసిల్దార్, మీగ్రామంలోని సర్పంచుల ద్వారా పూర్తిస్థాయిలో సర్వే చేసిన తర్వాతనే మీ భూములకు సంబంధించిన సమస్యలు నివృత్తి అవుతాయని ఆయన అన్నారు. ఇంకా కొంతమంది గిరిజనులు గిరి వికాసం, కళ్యాణ లక్ష్మి, పై చదువుల కొరకు, ఆర్థిక సహాయం, ఇసుక ర్యాంపులకు సంబంధించిన దరఖాస్తులతో పాటు వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, ఇతర ఆర్థికపరమైన పథకాల కొరకు అర్జీలు సమర్పించారని వారికి తప్పనిసరిగా పథకాలు వర్తించేలా కృషి చేస్తామని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించే అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా స్వయం ఉపాధి పథకాలు అందే విధంగా సంబంధిత అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేస్తున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఏవో భీమ్, ఎస్.ఓ సురేష్ బాబు, ఏసీఎంఓ రమణయ్య, డిటిఆర్ఓఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, సంబంధిత వివిధ విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని అందించిన కలెక్టర్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 31 – ప్రభాతవార్త:**
స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి ఓవరాల్ విభాగంలో దుమ్ముగూడెం మండలంలోని బండారిగూడెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది. ఈ సందర్భంగా కలెక్టర్ తన చేతుల మీదుగా అవార్డును అందించారు. అవార్డుతో పాటు పాఠశాలకు రూ.10 వేల నగదు పురసేఆ్కరాన్ని కూడా అందించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, నోడల్ ఆఫీసర్ సైదులు, పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 31 – ప్రభాతవార్త:**

స్పీ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11.30 గంటలకు డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండనున్నామన్నారు. 08744-243666 నంబర్ ద్వారా జిల్లా ప్రజలు ఎస్పీకి తమ సేమస్యలను తెలుపుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్



**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

సర్ధార్ వల్లబాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, జిల్లా అదికారులతో కలిసి దేశ ఐక్యతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా సర్ధార్ వల్లబాయ్‌పటేల్ పేరుగాంచారని, ఆయన పుట్టినరోజు జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత తొలి ఉప ప్రధాని, తొలి హోం మంత్రిగా దేశాన్ని ఐక్యంగా తీర్చిదిద్ది మనలో సమైక్య స్ఫూర్తి నింపిన వ్యక్తి అయనని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్.మధుసూదన్, జిల్లా రెవెన్యూ అధికారిణి శిరీష, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా దృష్టి సారించాలి

**-ఐటిడిప పీవో గౌతమ్‌పోట్రు**

**భద్రాచలం ప్రభాతవార్త :**
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులపై ముఖ్యంగా 10 తరగతి చదువుతున్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటినుండే పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధం చేసి ఉత్తమ ఫలితాలు వచ్చేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు దృష్టి సారించాలని ఐటీడీప ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు సంబంధిత ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన చాంబర్ నుండి గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ్రమం పాఠశాలలో చదువతున్న విద్యార్థిని విద్యార్థులు అందరూ పాఠశాలలోనే ఉండాలని, చలికాలం దగ్గర పడుతున్నందున పిల్లల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రతిరోజు మెనూ ప్రకాం పుష్టికరమైన ఆహారం అందించాలని ముఖ్యంగా ప్రతి ఆశ్రమ పాఠశాలలో కరెంటు సమస్య లేకుండా చూడాలని పాఠశాలల్లో



ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే సంబంధిత ప్రధానోపాధ్యాయులు రిపేర్లు చేయించి దానికి సంబంధించిన బిల్లులు డిడి ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయానికి పంపించాలని ఆయన అన్నారు. ఆశ్రమ పాఠశాల బాలికల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సిలబస్ పూర్తి కాకపోతే సెలవు రోజుల్లో కూడా అధునాపు తరగతులు తీసుకోవాలని, ప్రస్తుతం సాధనకు సంబంధించిన వర్క్‌బుక్స్ విద్యార్థులకు బోధించడం పూర్తి అయిన మరల ప్రారంభించాలని అన్నారు. సంబంధిత ఏటిడోవోలు మీ పరిధిలోని పాఠశాలల్లో తరగతులు సక్రమంగా నడుస్తున్నది లేనిది పర్యవేక్షిస్తూ ఉండాలని ఎవరైనా అశ్రద్ధ చేస్తే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఏసీఎం ఓ.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.